మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, గురువారం 23-07-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 273 పేజీలు : 8 వెల : 1 రూపాయి

ప్రతి ఊరునూ పచ్చదనంతో సింగారిద్దాం

- వన మహోత్సవంలో భాగంగా 20 కోట్ల మొక్కల్ని నాటేందుకు లక్ష్యం
- ఆగస్టు 15న పేదలందరికీ ఇళ్ల పట్టాలు
- 71వ వన మహోత్సవాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

కృష్ణాజిల్లా: 'ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి చెట్లు పెంచడం ద్వారా ప్రతి ఇంటినీ, ప్రతి ఊరునూ పచ్చదనంతో సింగారిద్దాం' అనే నినాదంతో 71వ వన మహోత్సవాన్ని బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని గాజులపాడు 'వనం మనం' ప్రాంగణానికి చేరుకొన్న ఆయన.. 'పేదల కోసం ఏర్పాటు చేసిన లే అవుట్‌లో మొక్కలు నాటి 'జగనన్న పచ్చతోరణం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వేప, రావి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. వన మహోత్సవంలో భాగంగా 20 కోట్ల మొక్కల్ని నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 13 వేల పంచాయితీలు ఉంటే, 17 వేల లే అవుట్లు సిద్ధం చేశామని.. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. మొక్కల్ని

[తరువాయి 2లో..

ఏపీలో కేబినెట్ విస్తరణ..
కొత్త మంత్రులుగా అప్పలరాజు, వేణుగోపాలకృష్ణ

నూతన మంత్రులుగా సీదిరి అప్పలరాజు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రమాణ స్వీకారం చేయిస్తున్న రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్

విజయవాడ : నూతన మంత్రులుగా సీదిరి అప్పలరాజు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇద్దరు మంత్రులతో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ప్రమాణ స్వీకారం చేయించారు. విజయ వాడలోని రాజ్‌భవన్‌లో మధ్యాహ్నం 1.29 గంట లకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి, స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రి ధర్మాన కృష్ణదాస్ తదితరులు హాజరు అయ్యారు.

అయితే కోవిడ్-19 నేపథ్యంలో ప్రమాణ స్వీకారోత్సవానికి పరిమిత సంఖ్యలో నేతలు హాజరు అయ్యారు. కాగా పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి

[తరువాయి 2లో..

కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు
ధర్మాన కృష్ణదాస్‌కు డిప్యూటీ సీఎం పదవితో పాటు రెవెన్యూ శాఖ బాధ్యతలు

తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రులుగా ప్రమాణం చేసిన సీదిరి అప్పలరాజు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు శాఖలను కేటాయించారు. కొత్త మంత్రులకు శాఖలు కేటాయించే క్రమంలో నలుగురు మంత్రుల శాఖల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. ధర్మాన కృష్ణదాస్‌కు డిప్యూటీ సీఎం పదవితోపాటు, రెవెన్యూ శాఖ బాధ్యతలు అప్పగించారు. ధర్మాన వద్ద ఉన్న

[తరువాయి 2లో..

అణు శాస్త్రవేత్తలకు కంగ్రాట్స్

హైదరాబాద్: భారతీయ అణు శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ కంగ్రాట్స్ చెప్పారు. కక్రాపార్ అటామిక్ పవర్ ప్లాంట్-3లో అణు విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రధాని మోదీ శాస్త్రవేత్తలను మెచ్చుకున్నారు. కక్రాపార్ ప్లాంట్‌లో క్రిటికాలిటీ సాధించినట్లు ఆయన తన ట్విట్టర్‌లో వెల్లడించారు. 700 మెగావాట్ల కేఏపీపీ-3 రియాక్టర్.. మేక్ ఇన్ ఇండియాకు గొప్ప ఉదాహరణగా నిలుస్తుందన్నారు. కక్రాపార్ మూడవ ప్లాంట్‌ను స్వదేశీ పరిజ్ఞానంతో డిజైన్ చేసినట్లు మోదీ తన ట్విట్టర్‌లో తెలిపారు. భవిష్యత్తు విజయాలకు ఇది నాందిగా నిలుస్తుందన్నారు.

కక్రాపార్ అణు విద్యుత్తు కేంద్రం గుజరాత్ రాష్ట్రంలో ఉన్నది.

క్రిటికాలిటీ సాధించడం అంటే.. ఆ అణు కర్మాగారంలో సాధారణ ఆపరేషన్ మొదలైనట్లు లెక్క. రియాక్టర్‌లో నార్మల్ ఆపరేషన్ ప్రారంభం కానున్నది. మూడవ ప్లాంట్‌లో త్వరలోనే అణువిద్యుత్తును ఉత్పత్తి చేయనున్నారు.

వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు ప్రమాణం స్వీకారం

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు నూతనంగా ఎన్నికైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ఆళ్ల అయోధ్య రామిరెడ్డి హిందీలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకట రమణారావు తెలుగులో ప్రమాణం చేశారు. అనంతరం ఇతర రాష్ట్రాల నుంచి ఎన్నికైన సభ్యులతో రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు.

కాగా మరో సభ్యుడు పరిమళ్ నత్వానీ వ్యక్తిగత కారణాలతో ఇవాళ ప్రమాణ స్వీకారానికి హాజరు కాలేదు. మరోరోజు ఆయన ప్రమాణ స్వీకారం చేస్తారని పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

ఇక 20 రాష్ట్రాల నుంచి మొత్తం 61 మంది సభ్యులు ఇటీవల రాజ్యసభకు ఎన్నికయ్యారు. వీరిలో చాలామంది ఇవాళ ప్రమాణ స్వీకారం చేస్తున్నారు.

వ్యాక్సిన్ కోసం వేచి చూడొద్దు

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాధనాలతోనే వైరస్ కట్టడికి కృషి
ప్రపంచదేశాలకు పిలుపునిచ్చిన డబ్ల్యూహెచ్‌ఓ చీఫ్

జెనీవా: కరోనా వైరస్ ప్రపంచవ్యాప్తంగా విజృంభిస్తున్న వేళ ప్రస్తుతం వ్యాక్సిన్ కోసం వేచిచూడొద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) అభిప్రాయపడింది. ప్రపంచ వ్యాప్తంగా వ్యాక్సిన్ కోసం విశేష కృషి జరుగుతున్నప్పటికీ ప్రస్తుతం ప్రాణాలను కాపాడటమే మన తక్షణ కర్తవ్యమని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ గెబ్రెయేసస్ స్పష్టం చేశారు.

'తప్పు చేయెద్దు, వ్యాక్సిన్ పరిశోధనను మరింత వేగవంతం చేయాలి. ఈ సమయంలోనే ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న సాధనాలతోనే విస్తృతంగా

[తరువాయి 2లో..

'అవినీతి రహిత భారతమే మనందరి లక్ష్యం'
ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

దిల్లీ: భారత దేశాభివృద్ధికి అవినీతి ఓ అవరోధంగా మారిందని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దేశం నుంచి పారదోలేందుకు ప్రభుత్వంతోపాటు పౌరసమాజం సంయుక్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాగ్ కార్యాలయ ప్రాంగణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. రాజనీతిజ్ఞతతోపాటు సంఘ సంస్కర్తగా, తత్వవేత్తగా, మేధావిగా, న్యాయకోవిదుడిగా, ఆర్థికవేత్తగా, రచయితగా, మానవతా మూర్తిగా బహుముఖ ప్రజ్ఞ కలిగిన గొప్ప వ్యక్తి అంబేడ్కర్ అని అభివర్ణించారు. ప్రపంచంలోనే దృఢమైన రాజ్యాంగం కలిగి ఉండటం భారతదేశ ప్రత్యేకత అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం నేటికీ ఓ మార్గదర్శిగా దారి చూపిస్తోందని చెప్పారు. అలాంటి రాజ్యాంగ పవిత్రతను కాపాడంలో ప్రతి భారతీయుడు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల గుండెల్లో అంబేడ్కర్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. తన జీవితంలో చివరిక్షణం వరకు సామాజిక అసమానత, కుల, లింగ వివక్షతకు

[తరువాయి 2లో..

ఏపీలో కరోనా.. ఒక్కరోజే 65 మరణాలు
రికార్డు స్థాయిలో పాజిటివ్ కేసులు

అమరావతి: ఏపీలో కరోనా వైరస్ మహా విజృంభణ కొనసాగుతోంది. రాష్ట్రంలో రోజురోజుకీ రికార్డు స్థాయిలో కేసులు నమోదవుతుండటం కలవరం రేపుతోంది. గడిచిన 24 గంటల్లోనే కొత్తగా 6045 పాజిటివ్ కేసులు, 65 మరణాలు నమోదయ్యాయి. గుంటూరు జిల్లాలో అత్యధికంగా 15 మంది ప్రాణాలు కోల్పోగా.. కృష్ణా జిల్లాలో 10, పశ్చిమగోదావరిలో 8,

[తరువాయి 2లో..

కరోనా వ్యాప్తి పెరుగుతోంది

శ్రీకాకుళం : జిల్లాలో కరోనా సామాజిక వ్యాప్తి పెరుగుతోందని జిల్లా కలెక్టర్ జె నివాస్ తెలిపారు. ఢిల్లీ వంటి ప్రాంతాల్లో సామాజిక వ్యాప్తి 30 శాతం మేర ఉందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండక పోతే సామాజిక వ్యాప్తి జిల్లాలో పెరిగిపోయే అవకాశం ఉంటుందని చెప్పారు. జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో ఎచ్చెర్ల మండలం పొన్నాడలో బుధ వారం పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరోనా పట్ల వివక్ష అవసరం లేదని పేర్కొన్నారు. కరోనా ఎవరికైన సోకవచ్చని చెప్పారు. కరోన జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, చేతులను తరచూ సబ్బుతోగాని, శానిటైజర్ తోగాని శుభ్రపరచుకోవాలని, ముఖాన్ని చేతులతో తాకకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. జిల్లాలో కరోనా వ్యాప్తి జరిగిందని, కరోనా లక్షణాలు ఉన్నా పరీక్షలకు బయటకు రావడం లేదని విచారం వ్యక్తం చేసారు. ఆలస్యంగా బయటకు వస్తే ప్రాణాలకు ముప్పు ఉంటుందని గ్రహించాలని అన్నారు. జిల్లాలో విస్తృత స్థాయిలో కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షలను వినియోగించుకుని కరోనా వైరస్ కు గురి అయినదీ, లేనిది తెలుసుకోవాలని అన్నారు. కరోనా సోకిందని వివక్ష చూపిస్తారనే భయం కూడా అవసరం లేదని కలెక్టర్ చెప్పారు.

3 వ పట్టణ పోలీస్ స్టేషన్లో కోవిడ్ నివారణ చర్యలను పరిశీలించిన సీపీ ఆర్.కె.మీనా

మద్దిలపాలెం : కరోనా నియంత్రణలో భాగముగా బుధవారం నగర పోలీసు కమీషనర్ ఆర్.కే. మీనా నగరంలోని 3 వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు కోవిడ్-19 నివారణ చర్యలను పరిశీలించారు, ఫిర్యాదు దారులకు స్టేషన్ నందు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలను పరిశీలించారు మరియు ఆర్మ్డ్ రిజర్వ్ మైదానం నందు పోలీసు సిబ్బందికి మరియు వారి కుటుంబాలకు కోవిడ్-19 బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలను తెలియ జేశారు, సిబ్బంది వారి డ్యూటీ డిశ్చార్జింగ్ సమయములో తీసుకోవాల్సిన జాగ్రత్తలను డెమో రూపములో చూపించారు, అనంతరం కోవిడ్ పాజిటివ్ వచ్చి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోలీసు సిబ్బందితో వీడియో కాన్ఫెరెన్సు ద్వారా మాట్లాడి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు.

గొలుగొండ వైద్య సిబ్బందికి కరోనా పాజిటివ్

గొలుగొండ : గొలుగొండ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంకి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. రోజు వారి విధుల్లో భాగంగా కొత్తమల్లంపేట గ్రామంలో బుధవారం సెకండ్ కాంటాక్ట్‌లో ఉన్న వ్యక్తులకు వైద్యాధికారి ధనలక్ష్మి టెస్ట్‌లు నిర్వహించగా, అక్కడే విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తను కూడా కరోణా టెస్ట్‌లు చేయించుకోవడం జరిగింది.

గ్రామంలో 9 మందికి టెస్టులు చేయగా ఆమెకు మాత్రం కరోనా పాజిటివ్ వచ్చింది. ప్రతిరోజు విధులకు ఈమె కొత్తకోట గ్రామం నుంచి గొలుగొండ రావడం జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు



రోడ్లు, భవనాల శాఖను మంత్రి శంకర్ నారాయణకు కేటాయించారు. సీదిరి అప్పలరాజుకు మత్స్య, పశుసంవర్ధక శాఖ బాధ్యతలు అప్పగించారు. శంకర్ నారాయణ వద్ద ఉన్న బీసీ సంక్షేమ శాఖను వేణుగోపాలకృష్ణకు కేటాయించారు.

కాగా, రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్న పిల్లి సుభాష్ చంద్రబోస్, మత్స్య, పశు సంవర్ధక, మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్న మోపిదేవి వెంకటరమణ ఇటీవల రాజ్యసభకు ఎన్నిక కావడంతో.. వారు తమ పదవులకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

ప్రతి ఊరునూ పచ్చదనంతో సింగారిద్దాం

నాటాలని కోరుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజలు, అధికారులతో ఈ సందర్భంగా ప్రతిజ చేయించారు. అదే విధంగా... ఆగస్టు 15న 30 లక్షల మందికి పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని సీఎం జగన్ పునరుద్ఘాటించారు. ''పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇళ్ల పట్టాలు ఇస్తుంటే టీడీపీ నేతలు అడ్డుపడుతున్నారు. కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారు. కేసులు వేస్తున్నారు. వారి వల్ల సుప్రీంకోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజున పేదలకు ఇళ్ల స్థలాలు అందించే కార్యక్రమం చేస్తాం'' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , బాలినేని శ్రీనివాస్ రెడ్డి , కొడాలి నాని , పేర్ని నాని , వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ , సీఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం , మహిళాకమిషన్ ఛైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో భౌతిక దూరం నిబంధనలు పాటించేలా జాగ్రత్తలు వహిస్తూ నవరత్నాల తరహాలో తొమ్మిది రకాల మొక్కలు నాటారు. కాగా వన మహోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం. ఈ క్రమంలో ప్రభుత్వం తరపున ఆరు కోట్ల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇరవై కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యంతో 'జగమంతా వనం.. ఆరోగ్యంతో మనం' అనే నినాదంతో అధికారులు మందుకు వెళ్తున్నారు. ప్రతీ ఒక్కరూ పది మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నారు. ప్రతి ఇల్లు, ప్రతీ ఊరూ పచ్చదనంతో సింగారిద్దామంటూ.. హంగూ ఆర్భాటాలకు ప్రాధాన్యం ఇవ్వకూడదన్న సీఎం జగన్ సూచనల మేరకు సాదాసీదాగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఏపీలో కేబినెట్ విస్తరణ.. కొత్త మంత్రులుగా అప్పలరాజు, వేణుగోపాలకృష్ణ

వెంకట రమణారావు రాజ్యసభ సభ్యులుగా ఎన్నిక అవడంతో వారిరువురు మంత్రి పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వారి స్థానంలో అప్పలరాజు, వేణుగోపాలకృష్ణకు మంత్రివర్గంలో అవకాశం దక్కింది. ఇక శ్రీకాకుళం జిల్లాకు చెందిన అప్పలరాజు 2019లో తొలిసారిగా పలాస నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మత్స్యకార వర్గానికి చెందిన మోపిదేవి స్థానంలో అదే సామాజిక వర్గం నుంచి అప్పలరాజుకు అవకాశం కల్పిస్తున్నారు. అలాగే శెట్టి బలిజ సామాజిక వర్గానికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోస్ స్థానంలో అదే సామాజిక వర్గం నుంచి తూర్పు గోదావరికి చెందిన చెల్లుబోయిన వేణుకు పదవి దక్కింది.

'అవినీతి రహిత భారతమే మనందరి లక్ష్యం'

వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. డాక్టర్ అంబేడ్కర్ దూరదృష్టి వల్లే కాగ్ వంటి సంస్థలతోపాటు వాటికి స్వయం ప్రతిపత్తి దక్కిందని వెంకయ్య నాయుడు వివరించారు. జవాబుదారీతనం, పారదర్శకత, సుపరిపాలన, ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం లోపాలను సరిదిద్దుకుని మార్పులు, చేర్పుతో మరింత సమర్థవంతంగా ముదుకెళ్లేందుకు కాగ్ ఇచ్చే నివేదికలు ఎంతో ఉపయోగకరమని వెల్లడించారు. 2022కల్లా కాగిత రహిత కార్యకలాపాలు నిర్వహించాలన్న కాగ్ నిర్ణయం అభినందనీయమని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాగ్ జనరల్ రాజీవ్ మహర్షి, డిప్యూటీ కాగ్ అనితా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్ కోసం వేచి చూడొద్దు

కట్టడి చేయాలి' అని టెడ్రోస్ పునరుద్ఘాటించారు. జెనీవాలో మీడియాతో మాట్లాడిన ఆయన.. గడచిన వారంరోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా పదిలక్షల కరోనా కేసులు నమోదవడం వైరస్ తీవ్రతకు అద్దంపడుతోందని అన్నారు. ఈ సమయంలో యూకే వ్యాక్సిన్ ఫలితాలను డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ స్వాగతించారు. కాంటాక్ట్ ట్రేసింగ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టడంతోపాటు అవసరమైనన్ని ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచదేశాలకు సూచించారు.

ఒకవేళ వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చినప్పటికీ ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ పంపిణీ చేసే కచ్చితమైన విధానం లేదని డబ్ల్యూహెచ్ఓ అత్యవసర విభాగాధిపతి మైక్ రేయాన్ స్పష్టం చేశారు. వ్యాక్సిన్ వచ్చాక సరఫరా సమస్యలు ఏర్పడే అవకాశం లేకపోలేదని హెచ్చరించారు. ప్రజల భాగస్వామ్యం, బలమైన నాయకత్వం, సమగ్ర వ్యూహంతో కరోనా వైరస్ మహమ్మారి వ్యాప్తిని నిరోధించవచ్చని ప్రపంచదేశాలకు సూచించారు. ఇదిలా ఉంటే, ప్రపంచవ్యాప్తంగా కరోనావైరస్ కేసుల సంఖ్య కోటీ 45లక్షలకు చేరిలో వీరిలో ఇప్పటికే 6లక్షలకుపైగా బాధితులు మృత్యువాతపడ్డారు.

ఏపీలో కరోనా.. ఒక్కరోజే 65 మరణాలు

తూర్పుగోదావరిలో 7, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో 5 చొప్పున, విజయనగరం జిల్లాలో 4, ప్రకాశం, శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో చెరో ముగ్గురు, కడప, నెల్లూరు జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. అలాగే, ఈ రోజు కొత్తగా 6494 మంది కోలుకొని డిశ్చార్జి అయ్యారు.

తాజాగా నమోదైన కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా కరోనా బాధితుల సంఖ్య 64,713కి పెరిగింది.వీరిలో 823మంది ప్రాణాలు కోల్పోగా.. 32,127 మంది కోలుకొని డిశ్చార్జి అయ్యారు. ఏపీలో ప్రస్తుతం 31,763 యాక్టివ్ కేసులు ఉన్నాయి.

పచ్చని శ్రీకాకుళం ఆవిర్భవించాలి

శ్రీకాకుళం : పచ్చని శ్రీకాకుళం జిల్లా ఆవిర్భవించాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ పిలుపునిచ్చారు. 71వ వన మహోత్సవం కార్యక్రమం ఎచ్చెర్ల మండలం పొన్నాడ పంచాయతీలో బుధ వారం జరిగింది. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జగనన్న పచ్చ తోరణం క్రింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పొన్నాడ వద్ద వేసిన ప్రభుత్వ లే అవుట్ లో జిల్లా కలెక్టర్ జె నివాస్, శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, డిఎఫ్ఓ జి.సందీప్ కృపాకర్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ రూపొందించిన పోస్టర్లను విడుదల చేసారు. జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అతి తక్కువ అటవీ శాతం కలిగిన జిల్లా శ్రీకాకుళం అన్నారు. కేవలం 12 శాతం మాత్రమే మొక్కలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పచ్చని శ్రీకాకుళం జిల్లా ఆవిర్భవించుటకు అంకురార్పణ చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న పచ్చ తోరణం క్రింద పేదలకు పంపిణీ చేస్తున్న లే అవుట్లలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. జిల్లాలో 65 వేల మంది లబ్దిదారులకు ఇళ్ళ స్థలాలను సిద్ధం చేసామని తెలిపారు. గత ఏడాది 50 లక్షలు మొక్కలు నాటడం జరిగిందని, అందులో 50 శాతం మేర మొక్కలు బ్రతికినట్లు అంచనాలు ఉన్నాయని పేర్కొన్నారు. గత ఏడాది ఉద్యాన విభాగంలో 10 వేల ఎకరాలలో జీడి మామిడి నాటడం జరిగిందని అన్నారు. శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాలుష్య రహిత వాతావరణం నెలకొల్పుటకు మొక్కలు నాటే కార్యక్రమం ప్రయోజనకరమన్నారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదలకు పంపిణీ చేస్తున్న లే అవుట్లలో మొక్కలు నాటడం వలన ఆహ్లాదకరంగా తయారు అవుతాయని చెప్పారు. పచ్చని తోరణాల మధ్య జీవనం ప్రశాంతను ఇస్తాయని చెప్పారు. నాటిన మొక్కలు పై శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. డివిజనల్ అటవీ అధికారి జి.సందీప్ కృపాకర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో 13 లక్షల మొక్కలు నాటుటకు కార్యాచరణ తయారు చేసామన్నారు. 65 లక్షల మొక్కలు పంపిణీ కోసం నర్సరీలలో సిద్ధంగా ఉన్నాని పేర్కొన్నారు. 7 వందల హెక్టార్ల అటవీ ప్రాంతంలో పచ్చదనం కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. రహదారికి ఇరువైపులా 123 కిలోమీటర్ల మేర మొక్కలు నాటుటనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ హెచ్.కూర్మారావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాల 917 లే అవుట్లలో 340.50 కిలోమీటర్లు, రహదారికి ఇరువైపుల, చేరువు గట్లపైన 593 కిలోమీటర్ల మేర, 1247 ఎకరాలలో బ్లాక్ ప్లాంటేషన్ తోపాటు బండ్ ప్లాంటేషన్, కార్యాలయాలు, సంస్థలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నామని చెప్పారు. 5,727 ఎకరాలలో ఉద్యాన వన మొక్కలు నాటుటకు కార్యాచరణ తయారు చేసామని తెలిపారు. ఉద్యానవన మొక్కలు నాటే కార్యక్రమంలో 7,798 మంది రైతులు ప్రయోజనం పొందనున్నారని చెప్పారు. ఉపాధి హామీ పథకం క్రింద 13.05 లక్షల మొక్కలు నాటనున్నట్లు కూర్మారావు తెలిపారు. ఉద్యానవన విభాగంలో మామిడి, కొబ్బరి, జీడి, సపోటా, నిమ్మ, సీతాఫలం, నేరేడు, జామ తదితర రకాల మొక్కలు., ఇతర విభాగాల్లో పనస, బాదం, వేప, చింత, కానుగ, మద్ది, నేరెడు తదితర మొక్కలు నాటనున్నట్లు పేర్కొన్నారు. లే అవుట్లలో 70,723 మొక్కలు, లే అవుట్లు కాకుండా ఇతర రహదారులలో 2,57,829 మొక్కలు., బ్లాక్ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్, సంస్థలలో 6.57 లక్షలు, ఉద్యానవన విభాగంలో 3.72 లక్షలు మొక్కలు నాటడం జరుగుతుందని వివరించారు. పండ్ల తోటల పెంపకంలో భాగంగా ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే వారికి తగిన ప్రోత్సాహకాలు అందించడం జరుగుతోందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మొక్కలు నాటుతానని, మొక్కలు నరకనివ్వమని అందరూ ప్రతిజ్ఞ చేసారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఎపిడి పంచాది రాధ, మండల ప్రత్యేక అధికారి ఎవిఎస్వి జమదగ్ని, తహసీల్దార్ ఎస్.సుధాసాగర్, డిప్యూటి రేంజ్ అధికారి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ళు కేటాయింపులో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి

గాజువాక: పేదలకు ఇళ్ళు కేటాయింపులో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా బుధవారం 75వార్డ్ జనసేనాపార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కోన పద్మ ఆధ్వర్యంలో జనసేన -బీజేపీ సంయుక్త ధర్నా చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కోన పద్మ మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తయిన గృహాలను పేదలకు ఇవ్వాలని, గత ప్రభుత్వం చేసిన తప్పులను ప్రస్తుత ప్రభుత్వం చేస్తుందని, అర్హులైన పేదలకు ఇళ్ళు ఇచ్చే వరకు జనసేన -బీజేపీ పార్టీలు ప్రజల పక్షనా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డ్ నాయకులు కిల్లని ముసలయ్య, మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ జనసేన నాయకులు కోన చినప్పారావు ,వీరమహిళ దాసరి జ్యోతి రెడ్డి, నీలాపు శ్రీనివాస్ రెడ్డి, నీలాపు అప్పలరెడ్డి, అంజూరి దీపక్, కిల్లని రవి, కోన శిరీష, కోన సంతోషి, వార్డ్ నాయకులు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గున్నారు.

35వ వార్డు ప్రసాద్ గార్డెన్స్‌లో కనకరెడ్డి పర్యటన

పూర్ణామార్కెట్: మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఐదవ రోజైన ప్రసాద్ గార్డెన్ వద్ద వున్నా ప్రజలకుగడపగడపకు వెళ్లి అడిగి తెలుసుకుంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ35వ. వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి అలుపనకనకరెడ్డిలి ఈయొక్క కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు ప్రధాన కార్యదర్శి, ఏ ఆది విష్ణు రెడ్డి, వార్డు యూత్ ప్రెసిడెంట్, ఎస్.కె యాసీన్, దక్షిణ నియోజకవర్గం సేవాదళ్ ప్రెసిడెంట్, ఏ సుబ్బిరెడ్డి, వార్డు సీనియర్ నాయకులు లండ త్రినాథ్, నౌషాద్,రమణమ్మ, జి. రమణ, నగేష్. వినోద్. మాలి బాబు, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా కార్యకర్తలకు అండగా కనకారెడ్డి

పూర్ణామార్కెట్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయినటువంటి కల్లు పాకులు పరిధిలో ఉంటున్న గణేష్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందినారు. ఆ యొక్క కుటుంబానికి పెద్ద దిక్కైన తండ్రి చనిపోవడంతో కుమార్ ని గణేష్ ను ఓదారుస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ. వార్డు అధ్యక్షుడు , కార్పొరేటర్ అభ్యర్థి. అలుపనకనకరెడ్డి. అంతేగాక ఈ యొక్క కుటుంబానికి నేను అండగా ఉంటానని భరోసా ఇస్తూ రెండు నెలలకు సరిపడే రేషన్, నాలుగు బియ్యం బస్తాలు, కిరాణా సామాన్లు, కొంత నగదు ఇవ్వడం జరిగినది అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది అని చెప్పడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఆది విష్ణు రెడ్డి, వార్డు యూత్ ప్రెసిడెంట్, ఎస్కే, యాసీన్, దక్షిణ నియోజకవర్గం, సేవాదళ్ ప్రెసిడెంటు, ఏ, సుబ్బిరెడ్డి. వార్డు సీనియర్ నాయకులు, లండ త్రినాథ్, పి రమణమ్మ, జి రమణ, చల్లా రావు, నగేష్, వినోద్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

డ్రైనేజీ వ్యవస్థ పరిష్కారానికి కృషి

55వవార్డులో పర్యటించిన కె.కె.రాజు

తాటిచెట్లపాలెం: విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వార్డు ధర్మానగర్ లో వార్డు పర్యటనచేసి సి.సి రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలును గుర్తించి వాటికి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని చెప్పిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఈ కార్యక్రమంలో 55వార్డు నాయకురాలు కె.వి.ఎన్ శశికళ,సేనపతి అప్పారావు, కటుమూరి సతీష్, గంగా మహేష్, యస్.ఎ.స్వామి, జె.గోవింద్, వై.శ్రీనివాస్, టి.వెంకటరావు, బద్రి,రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

గాజువాక : పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని ఇంటక్ కార్మిక నాయకులు మంత్రి రాజశేఖర్ అన్నారు. మొక్కలు నాటండి పచ్చదనాన్ని పెంపొం దించండి అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం జీవీఎంసి 76 వ వార్డు వైసీపి కార్పొరేటర్ అభ్యర్థిగా మంత్రి శంకర్ నారాయణ అధ్వర్యంలో అయన నివాస ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమం చేబట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటక్ కార్మిక నాయకులు మంత్రి రాజశేఖర్ పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ మన గాజువాక ప్రాంతంలో పరిశ్రమలు ఎక్కువగా ఉండటం వల్ల వాటి నుంచి వెలువడే కాలుష్యం వల్ల ఇక్కడ నివసిస్తున్న ప్రజలు అనేక రోగాల బారిన పడి అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. కాలుష్యాన్ని పారద్రోలాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు.

మంత్రి శంకర్ నారాయణ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్నా కాలుష్యాన్ని నివారించడానికి ప్రతిఒక్కరూ బాధ్యతగా ఒక మొక్కను నాటవలసిన అవసరమెంతైనా వుందన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్యనివారణలో భాగస్వాములు కావలని పిలుపునిచారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రంబ నారాయణ మూర్తీ, గంగవరం గోపి,సీరం రమణ,సీరం వెంకటరావు,పాత్రుడు , ఎం కె ఎన్ మూర్తి ,వెంకటేష్ , సింహాచలం , రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి

భీమునిపట్నం : క్రైస్తవులకు అన్ని శాఖల్లో నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఏపి క్రిష్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ డిజేఎం కుమార్ కాటన్ కోరారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గతంలో స్వర్గీయ. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఐదు చైర్మన్లు నాలుగు ఎమ్మెల్సీలు ,ఒక రాజ్యసభ సీటు కేటాయించినట్లు అన్నారు. అదే విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా దళిత క్రైస్తవులకు ఐదు చైర్మన్లు, ఎమ్మెల్సీలు కేటాయించాలని కోరారు. ఈ విషయమై ముఖ్యమంత్రి సలహాదారులు సజ్జల రామకృష్ణ ను తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీస్ లో కలిసిన ఇండియన్ దళిత క్రిస్టియన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు సజ్జలను కలిసి వినతి పత్రం అందించారు. దీంతో రామకృష్ణ సానుకూలంగా స్పందించారని సజ్జల తెలిపారనీ మోహన్ కుమార్ చెప్పారు.

సెక్స్‌వర్కర్స్‌కు రేషన్ సహాయం

విశాఖపట్నం : నవజీవన్ ఆధ్వర్యంలో సాలిగ్రామపురం ప్రాంతంలో నగరానికి చెందిన డెబ్భైమందికి బియ్యం, పప్పులు అందజేశారు. కోవిడ్ కారణంగా ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడానికి ఈ సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు ఫాదర్ బాలశౌరి అన్నారు. తమ సంస్థ నగరంలో వాడలలో ప్రజలకు ఈ రేషన్ సరకులు అందజేస్తున్నట్లు అయన తెలిపారు.

కార్యక్రమంలో ముందుగా కోవిడ్ పై తీసుకోవలసిన రక్షణ చర్యలు గురించి సెక్స్ వర్కర్స్ కు వివరించారు. నాటుసాప్ స్క్రీనింగ్ కమిటీ సభ్యులు బి.హరి పాల్గొని అంతర్జాతీయ కార్మిక సంస్థ సెక్స్ వర్కర్స్ను ను పని గుర్తించిందని వారి సంక్షేమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు జీవోలు జారీ చేసింది అన్నారు. కార్యక్రమంలో నవజీవన్ బాలభవన్ సొసైటీ సిబ్బంది కొల్లి జ్యోతి, ఎ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కరోనా విజృంభిస్తున్న వేళ...

వ్యాపారస్తులు సమయపాలన తప్పనిసరి

పరవాడ : ప్రస్తుతం కరోనా వైరస్ విజృంభిస్తున్న కారణంగా పర వాడ గ్రామంలో ఉన్న వ్యాపారం అందరు సమయపాలన పాటిం చాలని పంచాయితీకార్యదర్శి అచ్యుతరావు బుధవారము ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే వ్యాపా రాలు నిర్వహించాలని, వ్యాపారస్తులు అందరూ దీనికి సహకరిం చాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

పేదలకు ఇదివరకు నిర్మించిన ఇళ్లను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిరసన కార్యక్రమం

విశాఖపట్నం : భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాల మేరకు ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లక్షల సంఖ్యలో ఇళ్లను కేటాయించడం జరిగింది కానీ, ఈ పథకం ద్వారా టీడీపీ ప్రభుత్వం నిర్మించిన ఇళ్ల కాంట్రాక్టుల్లో అవినీతి చోటుచేసుకుందని కారణం చూపుతూ, ప్రస్తుతం మన రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇదివరకే నిర్మించిన ఇళ్లను పేదలకు కేటాయించకుండా వాటిని రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం ఉద యం లాసన్స్ బే కాలనీ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర అధ్యక్షతన జరి గిన ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖపట్నం మాజి ఎంపీ డా.కంభంపాటి హరిబాబు విచ్చేశారు. ఈ సందర్భంగా డా.కంభంపాటి హరిబాబు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం 2022 వ సంవత్సరాని కల్లా ప్రతి కుటుంబానికి స్వంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో కోటి ఐదు లక్షల ఇళ్లను దేశవ్యాప్తంగా మంజూరు చేయగా, కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ఇరవై లక్షలకు పైగా ఇళ్లను కేటాయించారు అని తెలిపారు. మన రాష్ట్రంలో గత ప్రభుత్వం తప్పుచేస్తే దోషు లను శిక్షించాలి కానీ పేదలకు అన్యాయం చేయ కూడదు అని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర మాట్లాడుతూ దేశంలో అనేక పెద్ద రాష్ట్రాలు ఉన్నప్పటికీ కూడా, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే 20% ఇళ్లను కేటాయించడం అనేది ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ప్రతి ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చులో కేంద్ర ప్రభుత్వం ఒక లక్ష యాభై వేల రూపాయలను సబ్సిడీ రూపంలో అందించినా కూడా అప్పట్లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం సజావుగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టలేకపోయిందని మరియు విపరీతమైన అవినీతికి పాల్పడిందని తెలిపారు.

ప్రస్తుతం మన రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఇదివరకే నిర్మించిన ఇళ్లను పేదలకు కేటా యించకుండా తాత్సారం చేస్తుందని, ఆయొక్క గృహాలు టీడీపీ ప్రభుత్వం యొక్క స్వంత నిధు లతో నిర్మించలేదని గ్రహించి, తక్షణమే అర్హు లకు నిర్మాణం పూర్తి చేసుకున్న ఇళ్లను అందిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కిసాన్ మోర్చా నగర అధ్యక్షులు చిరికి సత్య నారాయణ, తురగ శ్రీరామ్, ప్రసాద్ తది తరులు సామజిక దూరం పాటిస్తూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు.

అరుకు ఏరియా ఆసుపత్రిలో

గైనకాలజిస్టు, మత్తు డాక్టర్లను నియమించాలి : ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు

విశాఖపట్నం : విశాఖ జిల్లా అరకు ఏరియా హాస్పటల్ నిర్మించి మూడేళ్ళు అవుతుంది. ఈ ఏరియా హాస్పటల్ అరకు, అనంతగిరి, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు ఐదు మండలాల్లో సుమారు 2 లక్షల మంది ప్రజలకు వైద్య సేవలందిస్తుంది. ఈ ఆసుపత్రిని 150 పడకలకు అప్‌గ్రేడ్ చేశారు. కాని 50 పడకలు మరియు 50 పడకలకు సరిపడా వైద్య సిబ్బంది మాత్రమే వున్నారు. ఒపి రోజుకు 800 నుండి 1000 వరకు వుంటుంది. 6 గురు వైద్యులు మాత్రమే వున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గర్భిణీ స్త్రీలకు డెలివరీకి చాలా అవస్థలు పడాల్సి వస్తుంది. పిహెచ్‌సిలో ప్రసవం కష్టంగా వున్నవారిని ఏరియా హాస్పటల్‌కు పంపిస్తే అక్కడ మహిళా గైనకాలజిస్టు, మత్తు డాక్టర్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల మాతృ, శిశు మరణాలు సంభ విస్తున్నాయి. గర్భిణీ కేసులన్నీ విశాఖ కెజిహెచ్‌కు రిఫర్ చేస్తున్నారు. ఇక్కడ గైనకాలజిస్టు లేకపోవడంతో గతంలో ఒక మహిళను ఎస్.కోట తీసుకెళ్తుండగా మార్గం మధ్యలో మరణించారు. ఇలాంటి ఘటనలు అనేకం సంభవిస్తున్నాయి. గిరిజన ప్రాంతంలో సెల్ సిగ్నల్ వుండకపోవడం, 108 వెళ్ళని గ్రామాల్లో డోలీమోతతో ఆసుపత్రికి చేరు తున్నారు. కుటుంబ నియంత్రణ ఆప రేషన్లు కూడా ఇక్కడ జరగడంలేదు. ఈ ఆపరేషన్ల చేస్తే డాక్టర్లకు పారితోషకం ఇచ్చేవారు. ఆపరేషన్లు చేయకపోవడంతో ప్రైవేట్ హాస్పటల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దీనితో గిరిజన ప్రజలు ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. కావున తమరు స్పందించి విశాఖ ఏజెన్సీ అరకు ఏరియా 150 పడకల హాస్పటల్‌కు సరి పడా వైద్యులు, వైద్య సిబ్బం దిని నియమించాలని, మహిళా గైనకాలజిస్టు మరిము మత్తు వైద్యులను నియమించాలని బి. ప్రభావతి,వి.వి. జయ తదితరులు కోరుతున్నారు.

కోవిడ్-19 కట్టడిలో జగన్ ప్రభుత్వం విఫలం

విశాఖ సిటీ: కోవిడ్-19 కట్టడిలో జగన్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో వైఫల్యం చెందిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ నజీర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం నజీర్ మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో కరోనా పై ముఖ్యమంత్రి బాధ్యతరహిత వాఖ్యలవల్ల ప్రజల్లో నిర్లక్ష్య ధోరణి ప్రబలిపోయిందని చెప్పారు. ప్రాణాంత కమైన వ్యాది కాదు పారాసెటిమోల్ తో తగ్గిపోతుందనే అవగాహనహరహిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని ఎద్దేవా చేసారు. కరోనా పాజటివ్ వచ్చిన విజయ సాయిరెడ్డి కూడా పారాసెటిమోల్ వాడుతున్నారా? అని నజీర్ ప్రశించారు. విచ్చలవిడిగా ఉత్తరాంధ్రలో తిరిగి విజయసాయి రెడ్డి కరోనా వ్యాప్తికి కారణమయ్యారని విమర్శించారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి ని కలిసిన అనేకమంది అధికారులు, కార్యకర్తలు, రాజకీయ నాయకులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యుల అందరికీ ఆరోగ్యపరీక్షలు నిర్వహిం చాలని నజీర్ డిమాండ్ చేసారు.మనిషికి మూడు మాస్క్ లు అని చెప్పిన ప్రభుత్వం మాస్కులు ఎక్కడ పంపిణీ చేసారో చెప్పాలని డిమాండ్ చేసారు.అన్ని దేశాల దేశాధ్యక్షులు, ప్రధానమంత్రులు సైతం మాస్కులు ధరిస్తున్నా, జగన్ మాత్రం మాస్కు ధరించకుండా, భౌతిక దూరం పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నజీర్ మండిపడ్డారు.ప్రతి ఒక్కరూ కరోనా వైరస్ నియమ నిబంధనలు పాటిస్తూ మనలను మనమే కాపాడుకోవాలని ప్రజలకు నజీర్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం కరోనా విపత్తును ఎదుర్కొనటంలో పూర్తిగా వైఫల్యం చెందిందని నజీర్ అన్నారు. ఆదుకోవాల్సిన సమయంలో పెట్రో ధరలపై పన్నులను పెంచి దోచుకుంటున్నారని నజీర్ విమర్శించారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన ద్వారా రాష్ట్ర ప్రజల సొంతిల్లు కలను నేరవేర్చాలని ధర్నా

భీమునిపట్నం : గృహాలను గత టీడీపీ ప్రభుత్వం పంపిణీ చేయడంలో జాప్యం వహిస్తే, నేడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలని భారతీయ జనతా పార్టీ 3 వార్డ్ అధ్యక్షుడు లయన్.డాక్టర్. సత్తరపు వాయునందనరావు అన్నారు స్థానిక బీజేపి కార్యా లయం లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించిన రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తోందో అర్థం కావడం లేదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే అరుహులైన ప్రతి పేదవారికి ఇల్లు మంజురూ చేయాలని పేదవారికి అన్యాయం జరిగితే తమ పార్టీ చూస్తూ ఉరుకోదని చెప్పారు. లబ్ధిదారులు తమ వాటా మొత్తం చెల్లించిన తర్వాత ప్రభుత్వాలు మారడంతో కేటాయింపులు జరపకుండా గాలికి వదిలేస్తున్నారని గృహానిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారీగా నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిలో ఇళ్ల నిర్మాణ పథకానికి తూట్లు పొడుస్తూ కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అడ్డంకిగా పనిచేస్తున్నారని పాలకుల తీరు వల్ల అర్హులైన లబ్ధిదారులు నష్టపోతున్నారని, కేంద్రం నుంచి నిధులు మంజూరు అయిన తరువాత గత ప్రభుత్వం అనేక సాకులు చెప్పి ఎంపిక చేసిన ఇల్లు అందచేయకుండా నిర్లక్ష్యం చేస్తే కొత్త ప్రభుత్వం ఏర్పాటై 1'' సం'' పూర్తి అయినప్పటికీ లబ్ధిదారులకు అందించ కుండా అలసత్వం వహించడం భావ్యం కాదన్నారు, 2022 నాటికి దేశంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదు అనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ప్రారంభిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు మారాక కేటాయింపులు అపడంతో నిజమైన లబ్ధిదారులు నష్టపోవడమే కాకా కేంద్రం నుంచి వస్తున్న నిధులు దుర్వినియోగం అవు తున్నాయని, ఇల్లు లేని నిరు పేదలు ఇప్పటికీ నడి రోడ్ మీద ఉండిపోయారని . లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతాపార్టీ పోరా టం చేస్తుందని అన్నారు ఈ కార్య క్రమంలో 3 వార్డ్ జనరల్ సెక్రటరీ రాజ్ పురోహిత్ కుమార్, కార్యదర్శి కె.రాజారావు, కోశాధికారి పి.భరత్ కుమార్, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ళు కేటాయింపులో వైసీపీ ప్రభుత్వం విఫలం

- జనసేన గాజువాక కన్వీనర్ కోన తాతారావు

గాజువాక: పేదలకు ఇళ్ళు కేటాయింపులో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గాజువాక జనసేన పార్టీ గాజువాక కన్వీనర్ కోన తాతారావు వైకాపా ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. బుధవారం

పేదలకు ఇళ్లు కేటాయింపులో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జనసేన-బి జె పి సంయుక్తంగా ధర్నా నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ పి ఎ సి సభ్యులు మరియు గాజువాక ఇన్చార్జ్ శ్రీ కోన తాతారావు అధ్యక్షతన ఉదయం 10 గంటల నుండి 12 వరకు జరిగింది. ఈ సందర్భంగా కోన తాతారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాల అవినీతితో పెదలికిచ్చే ఇళ్ల నిర్మాణ పథకానికి తూట్లు పొడుస్తు న్నారని,పేద మరియు మధ్యతరగతి ప్రజలకు సంబంధించిన ప్రధాని మంత్రి అవాజ్ యోజన పథకం(పి ఎం ఏ వై) ద్వారా 11 లక్షల ఇళ్ళు నిర్మించుటకు 2014 నుంచి 2019 ఆఖరికి ఏ పి కి 11000 కోట్లు నిధులు ఇవ్వటం జరిగిందని, అందులో విశాఖకె 1,56,358 ఇళ్ళు కేటాయింపు జరిగినా... గత ప్రభుత్వం అలసత్వం, అవినీతి ఆరోపణలుతో నిర్మాణం పూర్తి కాక మధ్యలో ఆగిపోయాయని వాటిని పూర్తి చేసి అర్హులకు ఇవ్వలసిన భాద్యత వైసీపీ ప్రభుత్వానికి ఉందని అన్నారు. అలా చేయకుండా మరల అర్హులను ఎంపిక చేస్తామని పాత జాబితాలో అనర్హులున్నారని అందుకే స్థలాలు ఇస్తామని,సెంటుభూమి,అందులో ఇంటి నిర్మాణం అంటూ భారీ ఎత్తున దోపిడీకి తెరతీసిందన్నారు. గత ప్రభుత్వం తప్పుంటే ఆ ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవాలిగాని పేదల పొట్టకోడితే జనసేన, బిజెపి ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ జి.శశిధరన్ పిళ్ళై మాట్లాడుతూ 2022 నాటికి దేశంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం వుందని ఈ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన రావాల్సిన నిధుల ఆగిపోయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ధర్నా లో జనసేన నాయకులు కరణం కనకరావు, దల్లి గోవిందరెడ్డి,గొలగాని గోపిచంద్ యాదవ్,రెయ్యి రత్నం,ఆర్మీ గోవింద, కాద శ్రీను,గుంటూరు నరసింహమూర్తి, అల్లు రామారావు, దాసరి త్రినాధ్,వంశీ ములకలపల్లి,కర్రి శ్రీకాంత్,ముసలయ్య,నూకరాజు,లంకల మురళీదేవి, బీజేపీ కో-కన్వీనర్ గుంటూరు శంకర్రావు నాగేశ్వరరావు, తులసీదాసు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న లేగ దూడలను రైతులకు అందజేసిన అధికారులు

సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారికి భక్తులు సమర్పించిన లేగ దూడలు ను బుదవారం నాడు అధికారులు రైతులకు అందజేశారు ఇటీవల గోవులు లేగదూడ ల విషయంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈఓ డి.భ్రమరాంబ నిబంధనలకు అనుగుణంగా రైతుల వద్ద నుండి ఆధార్ మరియు నివాస స్థలం మొదలగు వివరాలు రైతులు వద్ద నుండి తీసుకొని వీరి ఇరువురికి 12 లేగ దూడలు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సుపెర్డెంట ముద్దాడ రమణ తదితరులు పాల్గొన్నారు.

విజయభాను సంపాదకీయం

పర్యాటకానికి కరోనా ఎఫెక్ట్

చైనా తర్వాత జనసాంద్రత ఎక్కువ కలిగిన దక్షిణాసియాలో వైరస్ విస్తరిస్తే పెను ఉపద్రవమే. సార్క్ దేశాలన్నింటా ఒకేవిధమైన వాతావరణ పరిస్థితులుంటాయి. జీవనరీతులు, ప్రమాణాలు కూడా దాదాపుగా ఒకే స్థాయిలో ఉంటాయి. అయినా ఈ దేశాల్లో ఒక్కో దేశానిది ఒక్కో సమస్య. మాల్దీవులకు వైరస్‌ను నిలువరించే ఆర్థిక, వైద్య, శాస్త్రపరిజ్ఞానం తగినంతగా లేదు. నిధుల కొరత సరేసరి. శ్రీలంక, భూటాన్ లాంటి దేశాలు చిన్నవైనా టూరిజం గణనీయంగా ఉంటుంది. గరిష్ఠ స్థాయిలో ప్రపంచ దేశాలనుంచి సందర్శకులుంటారు. కాబట్టి వైరస్ విస్తరణ ప్రమాదం ఎక్కువ. దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంస్థ (సార్క్) పునరుజ్జీవనానికి కరోనా వైరస్ పరోక్ష దోహదకారిగా మారుతున్నది. బద్ధ శత్రువులైనా ఆపద సమయాల్లో దగ్గరవుతారన్న నానుడిని నిజం చేస్తూ ఇన్నాళ్లూ ఎడమొఖం, పెడమొఖంగా ఉన్న దేశాలు ఏకతాటిపైకి వచ్చి చేయిచేయి కలుపుతున్నాయి. దక్షిణాసియా దేశాల్లో వైరస్ విస్తరించకుండా కట్టడి చేసేందుకు కలిసి నడువటానికి సమాయత్తమవుతున్నాయి. పాకిస్థాన్‌తో సహా సార్క్ సభ్యదేశాలన్నీ భారత్ పిలుపునకు సానుకూలంగా స్పందించాయి. దేశ దేశాలను వణికిస్తున్న కోవిడ్-19ని ఎదుర్కోవటం కోసం సార్క్ దేశాల మధ్య పరస్పర సహకారం అవసరమని ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపునకు సార్క్ దేశాధినేతల నుంచి తక్షణ స్పందన లభించింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా మోదీ ప్రతిపాదించిన వెంటనే సార్క్ సభ్యదేశాధినేతలంతా దృశ్య మాధ్యమ సదస్సులో భాగస్వాములవటం ముదావహం. సార్క్ దేశాల మధ్య గత నాలుగేండ్లుగా సయోధ్య లేదు. భారత్‌లో యురి ఉగ్రదాడి నేపథ్యంలో 2016లో పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరుగాల్సిన సార్క్ సదస్సును భారత్‌తో సహా మిగతా సభ్య దేశాలన్నీ బహిష్కరించాయి. పాకిస్థాన్ తన భూభాగాన్ని ఉగ్రవాదానికి స్థావరంగా చేయటం మానేయాలని డిమాండ్ చేశాయి. ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినప్పుడు మాత్రమే టెర్రరిజానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరులో పాక్ పాత్రను విశ్వసిస్తామని తేల్చి చెప్పా యి. అప్పటినుంచి ఈ ప్రాంతీయ కూటమి ద్వారా సాగే దౌత్య, రాజకీయ సంబంధాలు నామమాత్రంగా మిగిలిపోయాయి. ప్రాంతీయాభివృ ద్ధి, వర్తక వాణిజ్యాల కోసం సభ్యదేశాల మధ్య అత్యున్నత రాజకీయచర్చలు జరుగాలని శ్రీలం క, నేపాల్, మాల్దీవులు అప్పటినుంచీ కోరుతున్నాయి. కానీ దానికి తగిన రాజకీయ వాతావర ణం లేదని భారత్ చెబుతూ వచ్చింది. కోరలు చాస్తున్న కోవిడ్ కాటునుంచి దక్షిణాసియా ప్రాం తాన్ని సంరక్షించుకోవాలంటే ముందస్తు చర్యలు అవసరమని గుర్తించిన భారత్ తగురీతిన చొరవ తీసుకున్నది. సార్క్ సభ్యదేశాలైన ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, మాల్దీవులు, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక దేశాల అధినేతలతో వీడియో కాన్ఫరెన్స్‌కు ప్రతిపాదించింది. మోదీ ప్రతిపాదనకు సార్క్ నేతలంతా స్వల్పవ్యవధిలో నే స్పందించారు. నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ శస్త్రచికిత్స చేసుకొని దవాఖాన నుంచి బయటకు వచ్చిన మరునాడే పాలుపంచుకోవడాన్ని బట్టి సదస్సుకు లభించిన ప్రాధాన్యం అవగతమవుతున్నది. పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ మాత్రం నేరు గా భాగస్వామి కాకుండా ఆరోగ్యరంగ సలహాదా రు జాఫర్ మీర్జాను నియోగించారు. ఎప్పటిలాగే ఈ సందర్భంగా కూడా పాకిస్థాన్ రాజకీయ ప్రస్తావనలు చేసి వక్రబుద్ధిని చాటుకున్నది. మానవాళికి ప్రమాదం ముంచుకొస్తున్న పరిస్థితుల్లో కూడా మానవీయంగా స్పందించేబదులు రాజకీయాలు చేయటం గర్హనీయం. చైనా తర్వాత జనసాంద్రత ఎక్కువ కలిగిన దక్షిణాసియాలో వైరస్ విస్తరిస్తే పెను ఉపద్రవమే. సార్క్ దేశాలన్నింటా ఒకేవిధమైన వాతావరణ పరిస్థితులుంటాయి. జీవనరీతులు, ప్రమాణాలు కూడా దాదాపుగా ఒకే స్థాయిలో ఉంటాయి. అయినా ఈ దేశాల్లో ఒక్కో దేశానిది ఒక్కో సమస్య. మాల్దీవులకు వైరస్‌ను నిలువరించే ఆర్థిక, వైద్య, శాస్త్రపరిజ్ఞానం తగినంతగా లేదు. నిధుల కొరత సరేసరి. శ్రీలంక, భూటాన్ లాంటి దేశాలు చిన్నవైనా టూరిజం గణనీయంగా ఉంటుంది. గరిష్ఠస్థాయిలో ప్రపంచ దేశాలనుంచి సందర్శకులుంటారు. కాబట్టి వైరస్ విస్తరణ ప్రమాదం ఎక్కు వ. ఈ దేశాలన్నింటా విస్తారంగా ఉన్న గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల్లో వైరస్ మరింత ప్రమాదభరితంగా మారే అవకాశం ఉన్నది. అందుకే కోవిడ్-19ను నిలువరించటం కోసం ప్రధాని మోదీ ఇప్పటికే కోటి డాలర్ల సాయాన్ని ప్రకటించి, మిగతా దేశాలకు మార్గదర్శకంగా నిలిచారు. పొరుగు దేశాల వినతి మేరకు వైద్య బృందాలను పంపేందుకు సంసిద్ధతను వ్యక్తం చేశారు. మాల్దీవుల విజ్ఞప్తి మేరకు 48 గంటల్లోనే భారత్ అత్యవసర వైద్యసిబ్బందిని పంపించింది. ఇరాన్ చేసి న వినతులను కూడా మానవతా దృక్పథంతో పరిశీలిస్తున్నట్లు భారత్ తెలిపింది. కరోనాను కట్టడి చేసేందుకు మోదీ తీసుకున్న చొరవను అమెరికా, రష్యా దేశాధినేతలు కూడా శ్లాఘించటం గమనించదగినది. సార్క్ తరహాలో జీ-20 దేశాలు కూడా ఆన్‌లైన్ యంత్రాంగంతో అనుసంధానమవ్వాలని భారత్ ప్రతిపాదించింది.

ప్రతి ఒక్కరు మొక్కల నాటి

జగనన్న పచ్చతోరణం విజయవంతం చేయాలి

అచ్యుతాపురం : ప్రతి ఒక్కరు మొక్కల నాటి జగనన్న పచ్చతోరణం విజయవంతం చేయాలని వైసిపి నాయకులు దేశంశెట్టి శంకరరావు అన్నారు . బుధవారం దుప్పితూరు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహమీ పథకం కింద చేపట్టిన మొక్కలు నాటే కార్యాక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, దేశంశెట్టి కాసుబాబు, త్రినాథ్, ఈశ్వరరావు, ప్రగడ తాతబాబు, నర్మాల రమణ తదిత రులు పాల్గొన్నారు.

పంట పొలాలకు పంపా రిజర్వాయర్ నీరు విడుదల

అన్నవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో ఉన్న పంపా రిజర్వాయర్ నుంచి ఖరీఫ్ సీజన్ నిమిత్తం పంట పొలాలకు నీరును బుధవారం విడుదల చేసారు.ఈ సందర్భంగా జెఇ.ఎన్. శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ముందుగా ఈ సంవత్సరం పంట పొలాలకు నీరును విడుదల చేయడం జరుగుతుందని ప్రస్తుతం నీటిమట్టం 96.5 అడుగులు ఉన్న కారణంగా కొంచెం తొందరగా నీరు విడుదల చేస్తున్నామని,దీని వలన రైతులు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ఈ ఖరీఫ్ సీజన్ నవంబర్ నెల తో ముగుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు మరియు ఇరిగేషన్ సిబ్బంది తదితరులు

కరోనా వేళ.. నోబెల్ విందు కార్యక్రమం రద్దు

హైదరాబాద్: నోబెల్ బహుమతి గ్రహీతలకు ఇచ్చే విందును ఈ ఏడాది రద్దు చేశారు. కరోనా వైరస్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నోబెల్ ఫౌండేషన్ ఓ ప్రకటనలో పేర్కొన్నది. గత అర్ధశతాబ్దంలో నోబెల్ బాంకెట్‌ను రద్దు చేయడం ఇది తొలిసారి. చివరిసారి 1956లో విందు కార్యక్రమాన్ని రద్దు చేశారు. వివిధ రంగాల్లో పురస్కారాలు గెలిచిన వారితో పాటు సుమారు 1300 మంది అతిథులకు స్టాక్‌హోమ్‌లో భారీ విందును ఏర్పాటు చేస్తారు. అయితే ఈ సారి వేడుకను నిర్వహించడం లేదని ఫౌండేషన్ చైర్మన్ లార్స్ హెకెన్‌స్టన్ తెలిపారు. ప్రతి ఏడాది డిసెంబర్ 10వ తేదీన నోబెల్ బాంకెట్ ఈవెంట్‌ను నిర్వహిస్తుంటారు. హంగేరీపై సోవియెట్ యూనియన్ దురాక్రమణను వ్యతిరేకిస్తూ 1956లో నోబెల్ గ్రహీతలకు విందు కార్యక్రమాన్ని రద్దు చేశారు. రెండు ప్రపంచ యుద్ధ సమయాల్లోనూ ఈ కార్యక్రమాలను రద్దు చేశారు.

సైన్స్, లిటరేచర్, పీస్ క్యాటగిరీల్లో నోబెల్ పురస్కారాలను ఇస్తుంటారు. డైనమెట్ సృష్టికర్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరిట నోబెల్ అవార్డులను 1901 నుంచి బహూకరిస్తున్నారు.

మెడిసిన్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, లిటరేచర్, పీస్, ఎకనామిక్స్ రంగాల్లో ఈ ఏడాది యథావిధిగా అవార్డులను ప్రకటించనున్నారు. నోబెల్ పురస్కారాలను అక్టోబర్ 5 నుంచి 12వ తేదీ వరకు ప్రకటిస్తారు.

7.8 తీవ్రతతో భూకంపం సునామీ హెచ్చరికలు

వాషింగ్టన్: అలస్కా పీఠభూమిలో 7.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీంతో అధికారులు భూకంప కేంద్రం నుంచి 300 కిలోమీటర్ల వరకు సునామీ హెచ్చరికలను జారీ చేశారు. సముద్ర తీరానికి సమీపంలో, దీవుల్లో, దిగువ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సైరన్ మోగిస్తూ హెచ్చరించారని తెలిసింది. బుధవారం 06:12 గంటలకు ప్రకంపనలు వచ్చాయి. ఆంకోరేజ్‌కు నైరుతి దిశగా 800 కిలోమీటర్ల దూరం, పెర్రివిలెకు ఆగ్నేయం దిశగా 96 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉందని అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. తీవ్రత, ఇతర ప్రమాణాలను బట్టి భూకంప కేంద్రం నుంచి 300 కిలోమీటర్ల వరకు ప్రమాదకరంగా సునామీ అలలు వచ్చే అవకాశం ఉందని పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. భూకంపం తర్వాత చాలాసేపటి వరకు సాధారణ అలలు మాత్రమే రికార్డవ్వడంతో అలస్కాలోని కొన్ని ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలను వెనక్కి తీసుకున్నారు. అయితే కొడియాక్ దీవుల్లో దిగువ ప్రాంతాల్లో ఉన్న వేలాది మందిని ఖాళీ చేయించారు. ఇప్పటి వరకు ప్రమాదకర అలలేవీ రాలేదని ఈసారి వస్తాయని కచ్చితంగా చెప్పలేమని ఓ అధికారి అన్నారు. అన్నిటికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

అత్యంత వైభవంగా సత్యదేవుని

130వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి 130వ ఆవిర్భావ దినోత్సవ (జయంతి) వేడుకలు శ్రావణ శుద్ధ విదియ బుధవారం రత్నగిరి పై అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీ సత్యదేవుడు, అమ్మవార్ల మూల విరాట్‌లకు పంచామృతాభిషేకం నిర్వహించారు. ఉత్సవమూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి శ్రీస్వామి,అమ్మవార్లను వెండి రథంపై ఆలయం చుట్టూ వేద పండితుల వేద మంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ ఆలయ కార్యనిర్వహణాధికారి వేండ్ర. త్రినాథరావు చేతుల మీదుగా ప్రదక్షిణ ప్రారంభించారు.

అంతేకాకుండా స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా ఆయుష్య హోమం, పూర్ణహుతి,శ్రీ సూక్త,పురుషసూక్త జపాలు,నవావరణార్చన, సువాసినీ పూజలు,లింగాష్టకం మరియు రుద్రాభిషేకములు సూర్య నమస్కారాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కరోనా వైరస్ దృష్ట్యా శ్రీ స్వామివారి జయంతి ఉత్సవాలు అతికొద్ది మంది అర్చకులు,వేద పండితులు మరియు పరిమిత సిబ్బంది తో మాత్రమే శాస్త్రోక్తంగా నిర్వహించారు.

శ్రీ స్వామివారి జయంతి ఉత్సవ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఈరంకి.జగన్నాధరావు, ఏసి రమేష్ బాబు,ఏఈవో భ్రమరాంబ,పిఆర్వో కొండలరావు, సూపరింటెండెంట్లు అనకాపల్లి.ప్రసాద్,లక్ష్మణ స్వామి, పెండ్యాల.భాస్కరరావు, బలువు.సత్య శ్రీనివాస్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ,మరియు ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎంపీ మాధవి

మొక్కలు నాటుతున్న ఎంపీ మాధవి

కొయ్యూరు : మండలం బాలారం, ఆడాకుల గ్రామాల్లో వన మహోత్సవం సందర్భంగా పచ్చతోరణం కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకు ఎంపి గొడ్డేటి మాధవి హాజరై గ్రామాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణకు చెట్లు ఎంతో కీలకమన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి భర్త శివప్రసాద్, ఎంపిడిఒ మేరీరోజ్, ఏపిఒ కొండ బాబు, వైసిపి నాయకులు వెంకట రమణ, గాడి సత్య నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మీరాజు పాల్గొన్నారు.

మైదాన ప్రాంత గిరిజనులకు ఐటిడిఎ ఏర్పాటు చేయాలి:

మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు మినీ ఐటిడిఎ ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు ఎంపి మాధవికి వినతిపత్రం అంద జేశారు. మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజ నులు ఐటిడిఎ ఫలాలు పొందలేక పోతున్నారని ఎంపి దృష్టికి తీసుకువెళ్లారు.

అదే సుబ్రహ్మణ్యస్వామి మహిమ!

సంకీర్తన

భక్తుల కోరికలను నెరవేర్చడం కోసం సుబ్రహ్మణ్యస్వామి వివిధ ప్రదేశాల్లో అవతరించాడు. అలాంటి విశిష్టమైన క్షేత్రాల్లో ఒకటి అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం 'కోటంక' గ్రామంలో దర్శనమిస్తుంది. ఇక్కడి సుబ్రహ్మణ్యస్వామి మహి మాన్వితుడని భక్తులు విశ్వసిస్తుంటారు. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడనీ .. పూర్వం స్వామి సర్పరూపంలో మహర్షులకు దర్శనమిస్తూ వుండేవాడని చెబుతుంటారు.

ఇక్కడ స్వామివారి సన్నిధిలో పాతాళగంగ వుంది. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఇందులోని నీటి ధార తగ్గకపోవడం విశేషంగా చెప్పుకుంటూ వుంటారు. ఇది స్వామివారి మహిమగా విశ్వసిస్తూ వుంటారు. ఈ నీటిని స్వామివారి అభిషేకానికి ఉపయోగిస్తారు. పాతాళ గంగలోని నీటిని తీర్థంగా స్వీకరించడానికి భక్తులు మరింత ఆసక్తిని చూపుతారు.

ఈ నీటిని తీర్థంగా స్వీకరించడం వలన, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుముఖం పడతాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు. వివాహం విషయంలోను .. సంతాన భాగ్యం విషయంలోను ఆలస్యమవుతున్నప్పుడు, ఈ స్వామిని దర్శించుకుని మనసులో మాట చెప్పుకుంటే ఆ కోరిక నెరవేరుతుందని అంటారు. ఈ క్షేత్రంలో అడుగుపెట్టడం వలన సమస్త దోషాలు తొలగిపోతాయనీ, పుణ్యఫలాలు చేకూరతాయని చెబుతారు. విశేషమైన పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఎక్కువగా వుంటుంది. ఆహ్లాదకరమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది.

శివలింగారాధన ఫలితం!

పరమశివుడు లింగరూపంలో ఆవిర్భవించి, భక్తులచే పూజాభిషేకాలు అందుకుంటున్నాడు. శివలింగారాధన వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. బంగారం .. వెండి వంటి లోహపదార్థాలతో తయారు చేయబడిన శివలింగాలను, బాణలింగం .. స్ఫటిక లింగం వంటి వాటితో రూపొందించబడిన శివలింగాలను పూజించడంవలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని చెప్పబడుతోంది. మట్టితోను .. వెన్నతోను .. పిండితోను ఇలా వివిధ రకాల పదార్థాలతో తయారుచేయబడిన శివలింగాలను ఆరాధించడం వలన, పుణ్యరాశి పెరుగుతుంది. మనసులోని కోరికలను బట్టి ఆయా శివలింగ రూపాలను పూజించవలసి వుంటుంది. సాధారణంగా చాలామంది ఆరోగ్యాన్ని .. ఐశ్వర్యాన్ని కోరుకోవడం జరుగుతూ వుంటుంది. ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి ఐశ్వర్యం .. ఆరోగ్యం రెండూ అవసరమే. అందువలన వాటిని కోరుకోవడం జరుగుతూ వుంటుంది.



'పటిక బెల్లం'తో తయారు చేయబడిన శివలింగాన్ని పూజించడం వలన, ఆరోగ్యం కలుగుతుందని చెప్పబడుతోంది. ఇక ఐశ్వర్యాన్ని కోరుకునేవారు 'కపిల గోవు' పేడతో చేసిన శివలింగాన్ని ఆరాధించవలసి ఉంటుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ శివలింగాలను పూజించడం వలన, ఆశించిన ఫలితం తప్పక లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.

స్వీయ రక్షణే కరోనాకు మందు : కందుల నాగరాజు

విశాఖపట్నం : విశాఖ నగరంలో అధికసంఖ్యలో ప్రజలు కోవిడ్ బారిన పడుతున్నారని కేఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు ఆందోళన వ్యక్తం చేసారు.ప్రతి నిత్యం లాగానే ఈ రోజు కూడా 32వ వార్డ్ ప్రజల క్షేమ సమాచారాలు తెలుసుకునేందుకు వార్డ్ లో పర్యటించారు. వార్డ్ పరిధిలో కూడా కేసులు ఎక్కువగా ఉన్నా యని, అత్యవసర పని ఉంటేనే బయట కురావాలని ప్రజలకు సూచించారు. బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, మద్యం, ధూమపానం జోలికి పోవద్దని ప్రజలకు కోరారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న ముందుజాగ్రత్తల వల్లే మరణాల సంఖ్య తక్కువగా ఉందని అభిప్రాయపడ్డారు.ప్రజల ఎవరికి వారు స్వీయ జాగ్రత్తలు పాటించాలని కందుల కోరారు.కనీస దూరం, తప్పనిసరిగా మాస్క్ ధరించడం, బలవర్ధకమైన ఆహారం తీసుకుంటే కరోనా మహమ్మారి మన జోలికి వచ్చే అవకాశం తక్కువని అభిప్రాయపడ్డారు.వృద్ధులను,పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని కందుల కోరారు.త్వరలోనే వాక్సిన్ వస్తుందని కందుల ఆశాభావం వ్యక్తం చేశారు. భగవంతుని దయతో వార్డ్ ప్రజలందరికీ సహాయ మందించానని, అవసరమున్న అర్హతగల పేదలెవరైనా సహాయానికి తనను సంప్రదించవచ్చని కందుల కోరారు.

పేదల ఇళ్ళ స్థలాల్లో జరిగిన అవినీతి పై

విచారణ జరపాలంటూ బీజేపీ జనసేన ధర్నా

సింహాచలం: బుధవారం ఉదయం 10 గం.ల నుండి మ.12 వరకు జరిపారు.ప్రధాన మంత్రి ఆవస్ యోజన ద్వారా మన రాష్ట్రానికి 20లక్షల ఇళ్లను కేంద్ర మనకు అందిస్తే ఇప్పటి వరకు ఒక్క పేద వాడికి కూడా పంపిణీ చెయ్య లేదని 2015 నుండి కాలాన్ని వృధా చేసింది టీడీపీ ప్రభుత్వం అయితే. వైసీపీ ప్రభుత్వం ఆ నిర్మాణాల్ని ముట్టుకోకుండా వాటిని అలా గాలికి వదిలేసి ప్రతి పేదవానికి స్థలం ఇస్తామని మభ్యపెడుతున్న ప్రభుత్వాలపై అలానే వీళ్లు చేసిన చేస్తున్న అవినీతిపై తక్షణమే విచారణ జరిపించాలని బీజేపీ జనసేన సంయుక్తంగా ఈరోజుభీమిలి నియోజకవర్గం 98 వ వార్డు సింహాచలం పద్మావతి నగర్ వైభవ అపార్ట్మెంట్ నందు భారతీయ జనతా పార్టీ జనసేన ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి భారతీయ జనతా యువమోర్చా జోనల్ ఇంచార్జ్ మరియు 98 వ వార్డు భారతీయ జనతా పార్టీ జనసేన ఉమ్మడి అభ్యర్థి పేరి శ్రావణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో సామాజిక దూరం పాటిస్తూ ధర్నా కార్యక్రమం చేయుట జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జనసేన నాయకులు 98వ వార్డ్ బీజేపీ కన్వీనర్ పురుషోత్తం రావు, బీజేపీ నాయకులు చైతన్య ప్రభు బీజే వైఎమ్ నాయకులు చొప్పా వెంకట్రావు, పీతల చిరంజీవి 98 వార్డు జనసేన నాయకులు పక్కీ సుధీర్ పట్నాయక్ జనసేన నాయ కులు పక్కి పవన్ కుమార్ జనసేన నాయకులు సారిపల్లి ఈశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంబేరుపురం లో ఘనంగా జగనన్న పచ్చతోరణం వనమహోత్సవం

అంబేరుపురం లో మొక్కలు నాటుతున్న వైసీపీ నాయకులు

చోడవరం : మండలంలోని అంబేరుపురం గ్రామంలో ప్రభుత్వం చేపట్టనున్న పేదల కు పంపిణీ చేయనున్న ఇళ్ల స్థలాల లేఅవుట్ లో రోడ్డుకు ఇరువైపులా స్థానిక వైసీపీ నాయకులు బుధవారం మొక్కలను నాటారు.

జగనన్న పచ్చతోరణం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదేశాల మేరకు వేప, నేరేడు, బాదం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు, ఫ్లోర్ లీడర్ సూరిశెట్టి నాగ దుర్గ గోవిందా, శరగడం నాగేశ్వరరావు, పి. వెంకట రమణ (అబ్బాయి), ఆడారి కోటేశ్వరరావు, మజ్జి నాగేశ్వర రావు, దాడి ఆదిబాబు, దాడి ముత్యాల నాయుడు, విఆర్పి ముత్యాల నాయుడు, ఎన్ఆర్ ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజా సిద్ధార్థ

గుంటూరు : రాష్ట్రంలో ప్రస్తుతం కోవిడ్-19 కారణంగా రాష్ట్రంలో ఉన్న గ్రామీణ వైద్యులు (ఆర్ఎంపి,పిఎంపి,బిఎంపి)వారి యొక్క వైద్య వృత్తిని నిలిపి కొంత మంది ఇంటికే పరిమితమై ఉన్నారు.కావున ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు అడిగిన వారికి అన్ని వరాలు ఇచ్చే దేవుడు గా ప్రజల మన్ననలు పొంతున్న వైయస్.జగన్మోహన్ రెడ్డి తన పాద యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం వారి తండ్రి వైయస్.రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యుల కొరకు ఇచ్చిన 429 జీవో ప్రకారం శిక్షణ పూర్తి చేసిన వారికి తగిన గుర్తింపును ఇచ్చి మిగిలిన వారికి అదే 429 జీవో ప్రకారం శిక్షణ ప్రారంభించి వారికి కూడా తగిన గుర్తింపును ఇచ్చి త్వరలో ప్రారంభించబోయే వైయస్ఆర్ విలేజ్ క్లీనిక్ లలో గ్రామీణ వైద్యులకు అవకాశం కల్పించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ అనుభవ వైద్య సమాఖ్య సంఘాల అధ్యక్షుడు రాజా సిద్ధార్థ కోరారు.అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో గ్రామీణ వైద్యులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కారణంగా వారికి తగిన ఆర్థిక సహాయం చేసి అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

రెండు గ్రామాల్లో కౌలు రైతు గుర్తింపు సభలు

దేవరాపల్లి : మండలం లోని కాశీపురం, తెనుగుపూడి గ్రామాలలో బుధవారం కౌలు రైతు గుర్తింపు గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం. వాసుదేవరావు, మండల విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, కౌలు రైతుకు సహకారం అందించేందుకు గాను ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. భూ యజమానికి హక్కు భంగం కలగకుండా, భూ యజమాని సాగు హక్కు పై సంతకం చేయడం వల్ల భూ యజమానికి ఎటువంటి ఇబ్బంది రాకుండా 2019 సెక్షన్ 5 బి ప్రకారం భూమిపై యజమానికి సర్వ హక్కులు ఉంటాయనియన్నారు. కౌలుదారు రక్షణ చట్టం 1956 రద్దు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ గ్రామ సభలో రెవెన్యూ, వ్యవసాయ, బ్యాంక్ అధికారులు పాల్గొని కౌలు రైతును గుర్తించడం జరుగుతుందన్నారు. వీరికి సి సి ఆర్ సి కార్డులను జారీ చేసి బ్యాంకు ద్వారా రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా ఇటువంటి రుణ సదుపాయం లభిస్తుందో బ్యాంక్ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి ఆధునిక పనిముట్లు నాణ్యమైన విత్తనాలు వ్యవసాయ శాఖ ద్వారా లభించే సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్. దేవరాపల్లి బ్యాంకుల మేనేజర్లు వ్యవసాయశాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

విశాఖపట్నం : దళితులపై జరుగుతున్న దాడులు అణిచివేత వివక్షత నిరోధించడానికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి.మాదాసు చారేంద్ర డిమాండ్ చేశారు, దళితుల పట్ల నేటి ప్రభుత్వాలకు సానుకూలత లేదని తీవ్రంగా విమర్శించారు భారత దేశానికి తనదైన ఆధునిక మార్గాలో దిశ దశ చూపి ప్రపంచ చరిత్రలో రాజ్యాంగం ద్వారా ఒక స్థానం కల్పించి, దేశ ప్రజలకు మార్గని చూపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాలను ఉద్దేశ పూర్వకముగా అవమానించడం, కూల్చి వేయడం, వంటి చర్యలు అత్యంత హేయమైనా చర్యలు గా పలు దళిత సంఘం భావిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ప్రముఖ న్యాయవాది జేసీ రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాల దాడుల వెనక ఆధిపత్య రాజకీయాలు సంఘ పరివర సంస్థ నేతలు ప్రమేయం ఉందని ఆరోపించారు, అందులో భాగంగానే ఇటీవల ముంబైలో అంబేద్కర్ గారిని నివసించిన రాజా గృహంపై దాడులు, బాపట్ల ప్రాంతంలో. ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కూల్చివేత అంబేద్కర్ విగ్రహాలను అవమాన పరచి దుష్ట చర్యలకు పాల్పడిన మనువాద దాడులకు గట్టిగా బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని హెచ్చరించారు, దళితుల అభివృద్ధి కోసం చేసిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం నిధుల మళ్లింపు ను ఆపాలని దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములను ప్రభు త్వం చేపడుతున్న భూసేకరణ పద్ధతిని ఆపాలని దళితుల ఆత్మగౌరవం కోసం అభ్యున్నతి కోసం దళితులకు భూముల కొనుగోలు పథకం కొనసాగించాలని దళితులు స్వయం ఉపాధి కొరకు ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పలు వురు దళిత నాయకులు పాల్గొన్నారు.

ఇ.బోనంగి లేఅవుట్ లో మొక్కలు నాటే కార్యక్రమం

ముఖ్య అతిథిగా బొద్దపు చిన్నారావు

పరవాడ : వన మహోత్సవం పురస్కరించుకోని అంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన జగన్ అన్నాపచ్చతోరణం కార్యక్రమం ఒక మహోన్నతమైనది అని ఇ.బోనంగి వైసీపీ నాయకులు బొద్దపు చిన్నారావు తెలిపారు. దీంట్లో బాగంగా పరవాడ మండలం ఇ.బోనంగి లేఅవుట్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక వైసిపి నాయకులు బొద్దపు చిన్నారావు హజరై అయన చేతులు మీదగా ఈమొక్కలును నాటారు. అనంతరము అయన మాట్లడుతూ వృక్షో రక్షితఃరక్షిత అని అన్నారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంవలన పర్యావరణాన్ని పరి రక్షించు కోవచ్చు అని తెలిపారు. మన ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మొహన్ రెడ్డి జగన్ అన్నా పచ్చ తోరణం పేరుతో రాష్ట్రం వ్యాప్తంగా 20కోట్లు మొక్కలును నాటే బహుత్తకరమైన కార్య క్రమాన్ని ప్రారంభించడము జరిగిందనీ ఈ సందర్భంగా బొద్దపు చిన్నారావు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మల్లిఖార్జునరావు, మేడిశెట్టి ఈశ్వరావు, విఆర్పి.మేడశెట్టి కృష్ణ, వెంకటరాజు, బొద్దపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎరుపు రంగులో గౌతమి గోదావరి పరవళ్ళు

యానాం : ఎగువున కురిసే భారీ వర్షాల వలన దిగువున ఉన్న పలు ప్రాంతాల్లో గౌతమి గోదావరి పరవళ్ళు తొక్కుతుంది. ఈ సందర్భంగా యానాం జి.ఎం.సి.బాలయోగి వారధి, నవయుగ ఇంజనీరింగ్ జట్టి ,పుష్కర ఘాట్ తదితర ప్రాంతాల్లో వరద నీరు ముందుకొచ్చి పరవళ్ళు తొక్కుతుంది.

ఈ వరద నీరు ని చూసిన పలువురు కొత్త గోదారమ్మ తల్లి రాకతో మత్స్యకారులకు పులసల తో కాసుల పంట పండే రోజు వచ్చిందంటున్నారు. మరికొందరు పసుపు కుంకుమలతో గోదావరి కి పూజలు చేస్తున్నారు.

ఈ వరద నీరు గోదావరిలోకి రావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు చర్యలు యానం గోదావరి పరివాహక ప్రాంతాల్లో చేపట్టారు.

కోవిడ్ కేర్ సెంటర్లో మెరుగైన సౌకర్యాలు కల్పించండి

ఐటిడి ఏపిఓ డా.వెంకటేశ్వర్ సలిజామల

పాడేరు : స్థానిక వైటిసిలో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ కేంద్రంలో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డా. వేంకటేశ్వర్ సలిజామల స్పష్టం చేసారు. బుధవారం ఆయన కార్యాలయంలో కోవిడ్ కేర్ సెంటర్ నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ బాధితులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నాణ్యకమైన మెనూ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం,

రాత్రి బలవర్ధకమైన పోషకాహారం అందించాలన్నారు. ప్రతీ రోజు ఐదులీటర్ల మినరల్ వాటర్, సాయంత్రం స్నాక్స్ సరఫరా చేయాలన్నారు.

కోవిడ్ కేంద్రాన్ని ప్రతీ రోజు పోలీసులు, వైద్య సిబ్బంది తనిఖీ చేయాలన్నారు. మహిళలకు ప్రత్యేకంగా గదిని ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతిరోజు మరుగుదొడ్లను శుభ్రం చేయించాలని, ప్రత్యేకంగా పారిశుద్ధ్యం సిబ్బందిని నియమించాలని డివిజనల్ పంచాయతీ అధికారిని ఆదేశించారు. కోవిడ్ కేర్ సెంటర్ నుంచి డిశ్చార్జి చేసిన తరువాత ప్రతీ ఒక్కరు పద్నాలుగు రోజులు హోమ్ క్వారంటైన్ లో ఉండాలన్నారు.

కోవిడ్ పాజిటివ్ వచ్చిన వ్యక్తులు కరోనా విస్తరించకుండా క్వారంటైన్ కేంద్రంలో ఉండాలన్నారు.

ప్రతీ ఒక్కరూ సామాజిక దూరం పాటించాలని, బయటకు వెళ్లినపుడు మాస్క్ ను విధిగా ధరించాలని చెప్పారు. సంజీవిని బస్సు పాడేరు, అరకువేలీ, చింతపల్లి కేంద్రాలలో కోవిడ్ నిర్ధారణ పరీక్షలు ఏఏ తేదీలలో నిర్వహిస్తున్నది షెడ్యూలు సిద్ధం చేయాలని అదనపు జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.

ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు జి.విజయకుమార్, అదనపు జిల్లా వైద్యాధికారి డా. లీలా ప్రసా, డా. ప్రవీణ్ వర్మ, గిరిజన సంక్షేమశాఖ ఇఇ కెవి ఎస్ ఎన్ కుమార్, పాడేరు తాహశీల్దార్ ప్రకాశరావు , పి ఓడిటిటీ డా. రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలని

బీజేపి నాలుగవ డివిజన్ ఆధ్వర్యంలో ఉపవాస దీక్ష

భీమునిపట్నం : విశాఖ జీవీఎంసీ నాలుగవ డివిజన్ భాజపా ముఖ్యనాయకులు ప్రభుత్వం పై నిరసన తెలియజేస్తూ ఒక పూట ఉపవాస దీక్ష చేపట్టినట్లు నగర కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి అన్నారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 20 లక్షల ఇల్లును ప్రభుత్వం మారినా కూడా ఇప్పటి వరకు అర్హులైన పేదవారికి అందక పోడాన్ని తప్పుపడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నిధులతో నిర్మించిన సుమారు 3లక్షలు ఇల్లును నిర్మించి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో రాష్ట్ర ప్రజలు యొక్క ఆగ్రహానికి గురిఅయి అదో గతి పాలాయ్యందని గుర్తుచేశారు, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాలను పక్కన పెట్టి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 20 లక్షల ఇల్లకు సంబంధించి లబ్ధిదారులను వెంటనే గుర్తించి వారందరి యొక్క సొంతిల్లు కలను నేరవేర్చాలని, లేని పక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి ప్రజలు ద్వారా పడుతుందని గట్టిగా హెచ్చరించారు, వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజకీయాలకు అతీతంగా స్పందించి ప్రధానమంత్రి ఆవాస యోజన ద్వారా రాష్ట్ర ప్రజలు సొంతిల్లు కలను నేరవేర్చాలని అన్నారు.ఈ కార్య క్రమం డివిజన్ అధ్యక్షుడు బత్తిన వెంకటరమణ ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోని నాగరాజు, ఉపాధ్యక్షుడు రాగతి అప్పన్న, దౌలిపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కరోనా, సీజనల్ వ్యాధులు పై అవగాహన

విశాఖపట్నం : కరోనా వైరస్ విస్తరిస్తున్న ఈ సమయంలో భౌతిక దూరం పాటించుట ద్వారా నివారించ వచ్చును అని, బలమైన ఆహారం, మాస్క్, చేతులు కు గ్లోజెస్ ధరించి, సాధ్యమై నంత సామాజిక దూరం పాటించాలని - పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వ లేకుండా నీటి తొట్టె లను శుభ్రం చేసి వారం కు ఒక రోజు డ్రై డే పాటించి దోమలను, తద్వారా డెంగ్యూ వంటి వ్యాధులు నివారణ సాధ్యం అని 28వార్డ్ సచివాలయం సిబ్బంది పేర్కొన్నారు. ఆశ వర్కర్, వాలంటీర్స్ ఇంటింటికి సర్వే చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితి తెల్సుకున్నారు ఈ అవగాహనా కార్యక్రమం లో 28 వార్డ్ సెక్రటరీ పి.వి.కిరణ్‌కుమార్, ఆశ వర్కర్ పార్వతి, వాలంటీర్స్ బి. ప్రసాద్, గీత, కావేరి, నాగమణి పాల్గొన్నారు.

ఇళ్లులేని పేదవారికి వెంటనే ఇల్లు కేటాయించాలి

బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు

అచ్యుతాపురం : కేంద్ర ప్రభుత్వం సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఇల్లు లను వెంటనే ఇళ్లులేని పేదవారికి కేటాయిం చాలని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు అన్నారు . బుధవారం స్థానిక బిజెపి కార్యలయంలో పేదలకు ఇల్లు కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష వైకిరికి నిరసనగా ఆయన ఆధ్వర్యంలో బిజెపి , జనసేన పార్టీల సంయుక్తంగా ప్లకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగితె పేదోళ్ల పొట్ట కొట్టకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంతిన భక్త సాయిరాం , బిజెపి మండల అధ్యక్షులు రాజాన రాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కోరుకొండ ప్రసాద్, బిజెపి నాయకులు పల్లి రాజుబాబు, మేరుగు కాసుబాబు, అగ్గాల హనుమంతురావు, జనసేన ఎంపిటీసీ అభ్యర్థి శనివాడ నాగేంద్ర, వడిశల సన్యాసినాయుడు, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు నియామక పత్రాలు

కంచరపాలెం : గత ఏడాది నవంబర్ నెలలో ఐసీడీఎస్ అర్బన్ -1 నోటిఫికేషన్ కు సంబందించి మౌకిక పరీక్షల్లో ఉతీర్ణులైన అంగన్వాడీ వర్కర్ అండ్ హెల్పర్ లకు ఐసీడీఎస్ అర్బన్ -1 సి.డి.పి .ఓ టి.కనకదుర్గ బుదవారం మద్యాహ్నం నియామక పత్రా లను అందజేశారు. ఈ మేరకు ఆర్.అండ్.బి కూడలి ఐసీడీఎస్ అర్బన్ -1 కార్యా లయంలో ఒక్కొక్కరిగా అభ్యర్థులు దృవ పత్రాలను పరిశీలించి నియామక పత్రాలను అందజేశారు.3 వర్కర్ , 21 హెల్పర్ పోస్టులకు సంబందించి నోటిఫికేషన్ ప్రకటించగా అందులో వర్కర్ పోస్టుకు సంబం దించి 87 మంది దరఖాస్తు చేసుకోగా 16 మంది మౌఖిక పరీక్షకు ఎంపికయ్యారని అనంతరం నిర్వహించిన మౌఖిక పరీక్షలో ఇద్దరు ఎంపికయ్యారని అలాగే 21 హెల్పర్ పోస్టులకు సంబందించి 389 మంది దరఖాస్తు చేసుకోగా 74 మంది మౌఖిక పరీక్షకు ఎంపికయ్యారని అనంతరం నిర్వహించిన మౌఖిక పరీక్షలో 14 మంది ఏమికైనట్లు సి.డి.పి .ఓ టి.కనకదుర్గ తెలిపారు.

కార్యక్రమంలో సెక్టర్ సూపర్ వైజర్ లు శ్రవంతి, మానస, రాజేశ్వరి, వరలక్ష్మి, వేణీష తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు సొసైటీ సొమ్ములు వారం రోజుల్లో చెల్లించాలి : దుర్గాప్రసాద్

యానాం : నియోజవర్గం లో గల మత్స్యకారులకు ప్రభుత్వం చెల్లించవలసిన సొసైటీ (ఎస్సీ ఆర్ ఎఫ్)సొమ్ములు వారం రోజుల్లో ప్రభుత్వం చెల్లించాలని లేనియెడల ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయం దగ్గర ధర్నా చేపడతామని యానాం బిజెపి అధ్యక్షులు పెమ్మాడి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు .కరోనా కష్టకాలంలో గత ఏప్రిల్ నెలలో మత్స్యకార సహకార సంఘాల ప్రెసిడెంట్ లు సభ్యులందరూ దగ్గర నుండి సేవింగ్ ,రిలీఫ్ ఫండ్(ఎస్సీ ఆర్ ఎఫ్)కు సంబంధించి ఒక్కొక్కరి వద్ద నుండి రూ 1500 మత్స్యశాఖ అధికారులు కట్టించుకున్నారు అని ఈ సొమ్ము కడితే ఒక్కొక్కరికి సేవింగ్ స్కీమ్ ద్వారా రూ 4500 తిరిగి మూడు రోజుల్లో సభ్యుల బ్యాంకు ఖాతాల్లో పడతాయని ఆ శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారని అయితే మూడు నెలలు అయినా ఆ సొమ్మును ఖాతాల్లో పడలేదని ,1500 కట్టిన సొమ్ము సుమారు ఒక కోటి రూపాయలు ఉంటాయని తెలిపారు .ఈ కరోనా కష్టకాలంలో మత్స్యకారులకు చెల్లించవలసిన సొమ్ము ప్రభుత్వం వారం రోజుల్లో చెల్లించకపోతే నిరసనలు చేపడతామని ప్రభుత్వానికి అల్టిమేట్ చేశారు.

బిజేపి, జనసేన ఆధ్వర్యంలో నిరసన

పరవాడ : ప్రధానమంత్రి అవస్ యోజన ద్వారా రాష్ట్రానికి 20లక్షల ఇల్లును కేంద్రప్రభుత్వం ప్రజలుకు అందిస్తే ఇప్పటివరకు ఒకపేదవాడికి కూడా ఇల్లును పంపిణీచేయలేదుఅని పెందుర్తి బిజేపి కో కన్వీనర్ బొద్దపువెంకటరమణ, పెందుర్తి జనసేన సినియర్ నాయకులు మోటూరు సన్యాశినాయుడు తెలిపారు. 2015నుండి కాలాన్ని వృదా చేసింది టిడిపిఅయితే వైసిపి ప్రభుత్వం అనిర్మాణాలును గాలికివదిలేసి ,ప్రతి పేదవాడికి స్థలం ఇస్తాను అని చెప్పి మభ్యపెడతుందిఅనీ బిజేపి,జనసేన నాయ కులు అన్నారు. దీనిపై బొద్దపు వెంకటరమణఇంటివద్ద బిజేపి, జనసేననాయకులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యస్ యస్ నాయుడు, వీరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కరోనా అనుమానుతునిగా పరవాడలో ఒకరు మృతి

పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో కరోనా అనుమానుతునిగా హోల్ సేల్ వ్యాపారిఒకరుమృతి చెందారుఅని అదికార్లు తెలిపారు.

కరోనా వంటి విపత్కర సమయంలో పరవాడ గ్రామం లో కరోనా నివారణకు హైపోక్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించారు. అనంతరము నాయకులు మాట్లడుతూ ప్రతి ఒక్కరూ మాస్క్ లు దరించాలనీ, బౌతిక దూరంపాటించాలనీ తెలిపారు. అత్యవసర సమయంలో తప్ప ఇంట్లో నుండి బయటికి ఎవరూ రాకూడదు అని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు సిరిపురపు అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు, బండారు రామారావు, పైల అప్పలనాయుడు, ఎ.ఎన్.ఎమ్. రత్న, సచివాలయంసిబ్బంది, గ్రామ వాలెంటర్లీ,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలి

- ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి : వనం - మనం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలం లోని తన స్వగ్రామం తారువ గ్రామంలో బుధవారం జగనన్న పచ్చతోరణం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

71వ వనమోహోత్సవ కార్యక్రమంలో స్థానిక సచివాలయం కార్యాలయం చుట్టూ పక్కల, గ్రామ రోడ్డు కు ఇరువైపులా వేప, రావి తదితర మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు ఐటీ పురోభివృద్ధి.. మరోవైపు పారిశ్రామిక ప్రగతి.. ఇంకోవైపు పర్యాటక అభివృద్ధి..ఇలా అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి దిశగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తు న్నారన్నారు. విశాఖ వాతావరణ సమతుల్యతపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు.

రహదారికి ఇరువైపులా వనాలు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె. రమేష్ బాబు, ఎంపీడీఓ సుబ్బలక్ష్మి, అటవీ శాఖ అధికారి ఎం. రమేష్ కుమార్, ఉపాధి ఏ పి ఓ చంద్ర కళ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, కర్రి సత్యం తదితరులు పాల్గొన్నారు.

క్వారెంటెన్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

దేవరాపల్లి : మండలంలోని మూడు క్వారెంటెన్ కేంద్రా లను అనకాపల్లి ఆర్డీఓ ఆర్. సీతారామారావు ఆకస్మిత తనిఖీ చేశారు. మండల కేం ద్రంలోని సెంటరుతో పాటు తెనుగుపూడి, వేచ లంలో ఉన్న కేంద్రాలను బుధవారం పరిశీలించారు. ఆయా కేంద్రాలలో వసతులు, సదుపాయాలు గురించి సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ జె. రమేష్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ అరుణ్ చంద్, ఎస్.లలితా పాల్గొన్నారు.

గిరినాగును చంపితే జైలు శిక్ష తప్పదు..!

-మండల అటవీశాఖ అధికారి రమేష్ కుమార్

దేవరాపల్లి : ప్రపంచంలోనే అరుదైన గిరి నాగు చాలా ప్రమాదకరమైనటువంటివి అని, విష సర్పం అని వీటిని చంపితే సుమారుగా మూడేళ్లు జైలు శిక్ష తప్పదని మండల అటవీశాఖ అధికారి ఎమ్. రమేష్ కుమార్ అన్నారు. బుధవారం రైవాడ పంచాయతీ శివారు బేతపూడి గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాము కాటు వేస్తే ఈ విషానికి విరుగుడు కూడా లేదని అందువలన ఇటువంటి సర్పాలు కనిపించినప్పుడు వెంటనే అటవీశాఖ అధి కారులు సంప్రదించాలని ఆ పాములను పట్టి అటవీ ప్రాంతంలో విడిచి పెట్టడం జరుగు తుందని అన్నారు.

నాటుసారా నిర్మూలనపై దృష్టి సారించిన గజపతినగరం యువత

- సారా తయారీ స్థావరాలు ధ్వంసం - గ్రామస్తులు హర్షం

చోడవరం : మండలంలోని గజపతినగరం గ్రామంలో నాటుసారా నిర్మూలనపై స్థానిక యువత ప్రత్యేక దృష్టి సారించారు. దీనిలో భాగంగా గ్రామంలో పాడుబడిన ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన నాటు సారా ప్యాకెట్లను మంగళవారం పంచాయతీ కార్యదర్శి కి పట్టించి ఇచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. అలాగే బుధవారం గ్రామంలో శారదా నది సమీపంలో సారా తయారీ స్థావరాల పై దాడులు నిర్వహించి వాటిని ధ్వంసం చేశారు. గత కొంతకాలం నుంచి నాటుసారా విక్రయిస్తుడంతో గ్రామంలో కొంతమంది అలవాటు పడ్డారని, దీనివల్ల అనారోగ్యాలు కొని తెచ్చుకుంటున్నారని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మద్యం ధర ఎక్కువగా ఉండడం తో మద్యానికి అలవాటుపడ్డ మందుబాబులు నాటు సారా మొగ్గు చూపిస్తున్నారని, దీంతో సారా తయారీ, అమ్మకం దారులకు కాసుల వర్షం కురిపిస్తున్నారు. సారా విక్రయాల పై అధికారులకు సమాచారం అందిస్తున్న పెద్దగా పట్టించుకోకపోవడంతో సారా అమ్మకాలు గ్రామంలో యథేచ్ఛగా సాగుతున్నాయి అని, ప్రభుత్వ మద్యం కు అధిక డబ్బులు చెల్లించలేక కిక్కు కోసం నాటుసారా కు అలవాటుపడి ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారన్నారు. దీనిని చూడలేక నాటు సారాయి అరికట్టేందుకు గ్రామ యువత నడుంబిగించారు. ఇందులో భాగంగానే గ్రామంలో నాటు సారా తయారీ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించడం తో పాటు పంచాయతీ కార్యదర్శి కె యశ్వంత్, సచివాలయం మహిళా పోలీస్ గణేష్ అమ్మకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, నాటుసారా నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తున్నట్లు గ్రామానికి చెందిన యువత ఆడారి కోటి ఆది బాబు, శరగడం నరేష్, పీల మురళీకృష్ణ తదితరులు తెలిపారు. సారా నిర్మూలనకు కృషి చేస్తుండటంపై యువతకు స్థానిక మహిళలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్థాయిలో నాటుసారా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

శారదానది ఒడ్డున పొదల్లో నాటుసారా తయారీ స్థావరాలను ధ్వంసం చేస్తున్న స్థానిక యువత

పాడి పశువులు రైతన్నకు ఆర్థిక వనరు

అచ్యుతాపురం : పాడి పశువులు రైతన్నకు ప్రత్యామ్నాయ ఆర్థిక వనరు అని వెటర్నరీ అసిస్టెంట్ గిరిబాబు అన్నారు . బుధవారం మండలంలో వెదురువాడ గ్రామ రైతు భరోసా కేంద్రంలో రైతులకు పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాడి పశువుల పెంపకం, పాల దిగుబడి, కోళ్ల పెంపకం వంటి వాటిపై అవగాహన కలిపించారు. సబ్సిడిపై గడ్డి విత్తనాలు అంద జేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కారుకుండి గంగూలి శ్రీను, రాము, బాలకృష్ణ, రమణ, వెంకన్న తదితర రైతులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వాల అవినీతితో ఇల్లు నిర్మాణ పథకం కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అడ్డంకిగా మారాయని జనసేన పీఏసీ సభ్యులు పంతం నానాజీ విమర్శించారు.గత టిడిపి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాలు పేదలకు ఇల్లు అంద కుండా చేసి వారికి అన్యాయం చేశారంటూ ధ్వజ మెత్తారు. పేదవాడికి ఇంటికోసం జనసేన, బీజేపీ సంయుక్త ఆధ్వర్యంలో పోరు బాట పట్టారు. కాకినాడ రూరల్ నియోజవర్గంలో జనసేన పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కరోనా విజృంభిస్తున్న కారణంగా పంతం నానాజీ నివాసం వద్ద జనసేన,బీజేపీ పార్టీ నాయ కులు కార్యకర్తలు భౌతిక దూరాన్ని పాటిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. తనను గెలిపిస్తే 300 చదరపు ఇల్లు నిర్మాణానికి అయ్యే ఖర్చును తమ ప్రభుత్వం భరిస్తుందని ఎన్నికల ప్రచారంలో జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని కానీ ఇంతవరకు ఒక ఇంటిని నిర్మించకుండా ఇచ్చిన హామీలను గాలికి వదిలేశా రన్నారు. ఇళ్ల నిర్మాణంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో భారీగా అవినీతి జరిగిందని ఆరోపించిన జగన్ మోహన్ రెడ్డి ఇంత వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. పేదలందరికీ ఇల్లు పథకంలో ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కొనుగోలు చేసిన ఏడు వేల కోట్లు భూ కొనుగోళ్లు భారీగా అవినీతి జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయని వీటిపై ఎందుకు జగన్ మోహన్ రెడ్డి స్పందించడం లేదన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ బివికే కృష్ణంరాజు, సిహెచ్ రమేష్, జనసేన నాయకులు సిరంగు శ్రీను, తాటికాయల బుజ్జి, అట్ల సత్యనారాయణ వెంకట రమణ గోపు, అమరాది రాము, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి 349వ ఆరాధనోత్సవాలకు భక్తులు రావొద్దు

ఇంటి వద్దే శ్రీరాఘవేంద్రస్వామి అనుగ్రహం పొందాలి : మఠం అధికారులు వెల్లడి

మంత్రాలయం : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీరాఘ వేంద్రస్వామి 349వ ఆరాధనోత్సవాలలో భాగంగా నిర్వహించే మహారథోత్సవం ఈఏడాది లేదని మఠం అధికారులు తెలిపారు. ఆగస్టు 2నుంచి 8వరకు జరగాల్సిన సప్తరాత్రోత్సవాల్లో లికరోనావైరస్‌లి విజృంభణ దృష్ట్యా ఆంక్షలు విధిస్తున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు.ఉత్సవాల్లో పాల్గొనే వారి సంఖ్యను 50 మందికి లోపుగానే పరిమితం చేసి మఠం ప్రాంగణంలో సంప్రదాయాలను అనుసరించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆరాధన ఉత్సవాలను లియూట్యూబ్‌లి ఛానల్ లి'మంత్రాలయవాహిని'లి లో చూడవలసిందిగా కోరారు.కరోనా ఉధృతి తగ్గిన వెంటనే ఈ ఆరాధనకు సంబంధించి సంస్మరణోత్సవం పేరిట వైభవ కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు,దీనిని భక్తులు గమనించా లన్నారు. ఈ ఆరాధన ఉత్సవాల్లో కొద్ది మందికి మాత్రమే అనుమతి ఉంటుంది.కావున దర్శనార్థం వచ్చే భక్తులు, శిష్యులు రావద్దని తెలిపారు. ఎటువంటి వసతి,దర్శన భాగ్యం లేవని, భక్తులు గమనించి ఎవరి ఇంటి వద్దే వారే ఉండి స్వామి అనుగ్రహం పొందాలని సూచించారు.

మధురవాడలో కోరలు చాస్తున్న కరోనా...

జోన్ 1 లో ఒక్క రోజులోనే 93 కేసులు నమోదు

4 గ్రామ సచివాలయలలో 7 గురు సిబ్బందికి కరోనా పాజిటివ్

ఇప్పటికే ముగ్గురు మృతి చెందినట్లు సమాచారం

రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం

వైన్ షాపులు మూసివేయాలని వినతులు

మధురవాడ : మధురవాడలో కరోనా... కోరలు చాస్తోంది రికార్డు స్థాయిలో ఒక్క రోజులోనే 49 కేసులతో ఆందోళన కలిగిస్తుంది. ఒక్క రోజులోనే బారి సంఖ్యలో కేసులు నమోదు కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒక పక్క కేసులు పెరుగుతన్న అధికారులు పూర్తి స్థాయిలో శానిటైసాటిన్ పనులు లాంటి నివారణ చర్యలు చేపట్టడంలేదని ఆరోపణులు వినిపిస్తున్నాయి అలాగే అధికారులు ప్రతి రోజు కచ్చితమైన సమాచారం ఇవ్వడంలో అలసత్వం వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధురవాడ పరిసర ప్రాంతాల్లో కరోనా మహమ్మారి ముగ్గుర్ని కబళించిన ప్రజల్లో మార్పు రావడం లేదు, రోజు రోజుకు పెరుగుతున్న కరోనా కేసులను పట్టించుకోకుండా ప్రజలు విచ్చల విడిగా తిరగడంతో ఒకరి నుండి ఒకరికి ఇట్టే సోకుతుంది. జీవీఎంసీ, పోలీసు, వైద్య సిబ్బంది ఎన్ని సూచనలు చేస్తున్నప్పటికీ ప్రజలు పట్టించుకోకపోవడంతో కరోనా విజృంభిస్తుంది ప్రదానంగా వాణిజ్య సముదాయాల వద్ద గుంపులు గుంపులుగా చేరి ప్రజలు తమ ప్రాణాలను పన్నంగా పెడుతున్నారు తప్ప నిబంధనలు పాటించడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరో పక్క మద్యం షాపులు వద్ద వందల సంఖ్యలో మద్యం ప్రియులు దుకాణాల ముందు క్యూలు కడుతున్నారు దీనితో ఎవరికి వ్యాధి ఉందొ లేదో తెలుసుకొనే లోపే కరోనా దాని విశ్వరూపం చూపిస్తుంది. ఇదే కొనసాగితే రానున్న రోజుల్లో మరిన్ని కేసులు పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. అధికారులు అనేక చర్యలు చేపట్టినప్పటికీ ప్రజల్లో చైతన్యం రావడంలేదని పలువురు వాపోతున్నారు.ఇదిలావుండగా జోన్ 1 పరిధి 6 వార్డులో గల పలు గ్రామా సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బందికి సైతం కరోనా సోకడంతో ఇతర సిబ్బంది బయాందోళనకు గురవుతున్నారు, ఈ మధ్య ఓ ప్రభుత్వ కార్యాలయంలో పనిచిస్తున్న ఉన్నతాధికారి కరోనా ని జయంచి విదులోకీ చేరిన కార్యాలయం కు వెళ్లాలంటే ప్రజలు మాత్రం ఆందోళన చెందుతున్నారు. రవాణా వ్యవస్థ ప్రారంభం తరువాత వూహించని రీతుల్లో కేసులు పెరిగిపోతున్న మరో పక్క వివిధ అవసరాల పేరిట ఇతర ప్రాంతాలకు వెళ్లి వొచ్చిన ద్వారానే ఎక్కువగా కేసులు నమోదు అవుతున్నాయి. పార్టీలు ఫంక్షన్లు సమావేశాలకు హాజరైన వారికి ఈ కేసులు నమోదవుతున్నాయి. మరొకసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాక్ డౌన్ విధిస్తేగాని కరోనా కట్టిడి సాధ్యం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పీఎంపాలెం లో స్వచ్ఛంద లాక్ డౌన్

కరోనా మహమ్మారి విజృంభణతో పీఎం పాలెం వర్తకుల సంఘం ఆధ్వర్యంలో పీఎం పాలెం పరిసర ప్రాంత కాలనీలు లో స్వచ్ఛంద లాక్ డౌన్ కు పిలుపునిచ్చారు ఈ నేపథ్యంలో నేటి నుండి స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు లాక్ డౌన్ చేస్తున్నట్లు ప్రకటించారు నిత్యావసర వస్తువులు, కాయగూరలు వంటివి కొనుగోలు కోసం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దుకాణాలు తెరిచి ఉంచబడుతుంది అని స్థానిక ప్రజలు అందరూ పై విషయాన్ని గమనించి సహకరించగలరని సంఘం నాయకులూ కోరుతున్నారు. అలాగే వ్యాపారా ప్రదేశాలలో ప్రజలందరూ విధిగా మాస్కు ధరించి, భౌతిక దూరం పాటించాల్సిందిగా అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రజలు ఎవరు మధ్యాహ్నం తరువాత బయటకు రావద్దని కోరుతున్నారు.

కరోనా బాధితులకు కనీస సౌకర్యాలు కల్పించాలి ! - సీపీఐ నగర కార్యదర్శి డిమాండ్

కరోనా పాజిటివ్ వచ్చిన వారిని మారికవలస గిరిజన పాఠశాలలో ఉంచారని వారికి కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని సీపీఐ నగర కార్యదర్శి ఎం పైడిరాజు పేర్కొన్నారు. బుధవారం కరోనా బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను సీపీఐ దృష్టికి తీసుకొచ్చారు దీనిపై సీపీఐ నాయకులూ స్పందిస్తూ కరోనా బాధితులకు మెరుగైన సౌకర్యాలు కల్పనతో పాటు వైద్యులను నియమించాలని, మంచినీటి వసతి కల్పించి జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పోలీసులకు శానిటైజర్లు, ఆక్సిజన్ సిలిండర్, మెడికల్ కిట్ అందజేత

- విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్

విజయనగరం : జిల్లాలో కోవిడ్ 19 విధులు నిర్వ హిస్తున్న పోలీసులకు అందజేసేందుకుగాను స్వచ్ఛంద సంస్థలైన రవితేజ ఫౌండేషన్ ఫర్ పూర్ అండ్ నీడీ, డ్యూటీ టూవర్డ్స్ సొసైటీ మరియు అభిమాని సేవా సంస్థలు జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐపిఎస్‌ను బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కలిశారు. కోవిడ్ 19 వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న తరుణంలో బయట తిరగ డానికే భయపడే పరిస్థితుల్లో పోలీసులు నిర్విరామణంగా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తు న్నారని, వారిలో స్ఫూర్తిని నింపి, జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ముందుండి నడిపిస్తున్నారని జిల్లా ఎస్పీ సేవలను సంస్థల ప్రతినిధులు కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూ - ప్రజల సహకారంతోనే కోవిడ్ 19విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తు న్నామని, తమకు ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు మద్దతు తెలిపి, ఎన్నో విధాలుగా సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారని స్వచ్ఛంద సంస్థల సేవలను జిల్లా ఎస్పీ ప్రశంసించారు. విజయనగరం పట్టణానికి చెందిన రవితేజ ఫౌండేషను ఫర్ పూర్ అండ్ నీడీ సంస్థ ప్రతినిధి ఎల్.ఎస్. రవితేజ తమ సంస్థ తరుపున 500 శానిటైజర్లును జిల్లా ఎస్పీ బి.రాజకుమారికి అందజేశారు. అదే విధంగా, డ్యూటీ టూవర్డ్స్ సొసైటీ మరియు అభిమాని సేవా సంస్థల ప్రతినిధులు సతీష్, రవి, నాగేశ్వరరావులు జిల్లా ఎస్పీకి తమ సంస్థల తరుపున మెడికల్ కిట్, ఆక్సిజన్ సిలిండరు, పల్స్ మీటరు, బ్రీత్ ఎనలైజరు, ఆక్సీ మీటరు, అత్యవసర డ్రగ్స్‌ను అందజేశారు. తాము అందజేసిన మెడికల్ కిట్, శానిటైర్లు, ఇతర పరికరాలను ప్రజల కోసం పని చేస్తున్న పోలీసులకు వినియో గించాల్సిందిగా సంస్థల ప్రతినిధులు జిల్లా ఎస్పీ బి.రాజకుమారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, స్పెషల్ బ్రాంచ్ సిఐ వి.వి.అప్పారావు, ఆర్ఐ శంకర్ మరియు ఇతర పోలీసు అధికారులుపాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జగనన్న పచ్చతోరణం

కాకినాడ : పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న పచ్చతోరణం కార్య క్రమంలో భాగంగా జగన్నాధపురంలో ఉన్న సైంట్ ఆన్స్ ఎయిడెడ్ గర్ల్స్ హైస్కూల్‌కి చెందిన ఎన్‌సీసీ కేడెట్లు మొక్కలు నాటారు. మూడవ ఆంధ్ర ఎన్‌సీసీగర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఏఎన్ రాణా ఆదేశాలతో సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు సిస్టర్ నిర్మల కుమారి, అసోసియేట్ ఎన్‌సీసీఅధికారిని, ఫస్ట్ ఆఫీసర్ ఏ త్రిపుల నేతృత్వంలో ఎన్‌సీసీ కేడెట్స్ చే ఏటిమొగ, డ్రైవర్స్ కాలనీ, మహా లక్ష్మీ నగర్ తదితర ప్రాంతాలలో వాళ్ళ ఇంటి వద్ద ,ఖాళీ ప్రదేశాలలో మొక్కలను నాటించారు.

అలాగే చెట్లు వలన కలిగే ప్రయో జనాలను స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.

పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో 40 మంది ఎన్‌సీసీ క్యాడెట్ లు పాల్గొన్నారు.

ఎర్రకోటలో జగనన్న

పచ్చతోరణం కార్యక్రమం

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి

ఎమ్మిగనూరు : మండలంలోని ఎర్రకోట గ్రామంలో జగనన్న పచ్చతోరణంను ఎమ్మిగనూరు లివైసిపి సీనియర్ నాయకుడులి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడుకునేలా ప్రతి ఒక్కరు భాగస్వాములై బాధ్యతను తీసుకోవాలన్నారు.

ప్రతి ఊరును, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌లి లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో ఇన్చార్జి లిఎంపీడీవోలి వెంకటరమణప్ప, ఏపీఓ జావేద్ అహ్మద్, టెక్నికల్ అసిస్టెంట్ పాండురంగ, ఫీల్డ్ అసిస్టెంట్ ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు/ఎర్రకోట : జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో మొక్కలకు నీరు పోస్తున్న వైసిపి సీనియర్ నాయకుడు జగన్మోహన్ రెడ్డి

గాజువాక హత్య కేసుని చేధించిన పోలీసులు

కంచరపాలెం : ఇటీవలే గాజువాక గుడివాడ అప్పన్న కాలనీ వద్ద జరిగిన హత్య కేసు మిస్టరీ ని పోలీసు లు చేధించారు. ఇందుకు సంబంధించి నగర పోలీసు కమిషనర్ ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో వివరాలు వెల్లడించారు. ఇటీవలే గాజువాక గుడివాడ అప్పన్న కాలనీ గ్లోబెక్ షాపింగ్ మాల్ వెనుక పాడుబడ్డ పాత చేపల కంపెని కాలువలో 25 నుండి 30 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృత దేహాన్ని గుర్తించిన వి.ఆర్.ఓ కార్తీక్ పోలీసు లకు సమాచారామందించారు. అయితే మృతదేహం గుర్తు పట్టలేని విదంగా ఉండటంతో పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజ హెచ్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు . అయితే ఈకేసుని సీరియస్ గా తీసుకున్న నగర కమిషనర్ ఆర్ .కే మీనా జోన్ -2 డీసీపి , సౌత్ సబ్ డివిజన్ ఏసిపి , గాజువాక సి.ఐ ,ట్రైనింగ్ డిఎస్‌పి కుమారి, ఎస్.శిరీష సిబ్బంది నాలుగు బృందాలు గా ఏర్పడి కేసు దర్యాప్తు వేగవంతం చేశారు. అయితే ఘటన స్థలంలో సేకరించిన మృతుని వాచ్ , కడియం, బట్టలు, చెప్పులు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసు లు మృతుని అంచుకి కనిపెట్టారు. మృతుడు గుడివాడ అప్పన్న కాలనీ లో నివాసం ఉంటున్న గుర్రాల గణేష్ (38)గా గుర్తించారు. ఆదిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముద్దాయిలు అదేప్రాంతానికి చెందిన %ూ%1, గుర్రాల జోగారావు, 27), మల్కాపురం ప్రాంతానికి చెందిన %ూ%2. గుంటు దీనా అలియాస్ స్వాతి లు గా గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. మృతుడు గుర్రాల గణేష్, నిందితుడు గుర్రాల జోగారావు బందువుల అమ్మాయిని తాను పెళ్లి చేసుకోవాలనుకుంటున్న గుంటూ దీనా అలియాస్ స్వాతిల తో అసభ్యకరం గా ప్రవర్తించేవాడు. ఈ విషయమై నిందితుడు గుర్రాల జోగారావు మృతుడు గుర్రాల గణేష్ , పలుమార్లు హి హెచ్చరించాడు. అయితే గణేష్ ఎంతకీ వినకపోవడంతో పథకం ప్రకారం ఈనెల 5 వ తేది మద్యాహ్నం మృతుడికి కల్లుపట్టించి మంచి మాటలు చెప్పి గ్లోబక్స్ పాపింగ్ మాల్ వెనుక ఉన్న మూతపడ్డ పాత చేపల కంపెనీ లోకి తీసుకెళ్లి పూటు గా మట్టి కల్లు పట్టించి, మృతుడు ముత్తు లోకి జారుకోవడంతో నిందితుల్లో ఒక్కరైనా గుంటు దీనా మృతుడు గణేష్ తల పై కర్లతో కొట్టడంతో ఒక్కసారిగా గణేష్ కిందపడిపోయాడు. దీంతో నిందితుడు జోగారావు మృతుడి బెల్ట్ తీసి బెల్ట్‌తో మృతుడి పీకను బిగించి చంపి అనంతరం పాడుబడిన కాలువ లో మృతదేహాన్ని పడేసి వెళ్లిపోయారని తెలిపారు.

జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే పర్వత

అన్నవరం/శంఖవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలంలో శంఖవరం గ్రామంలోని ప్రజలు అందరూ స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందిం చాలని, అందరూ సుభిక్షముగా ఉండాలనే ఉద్దేశ్యంతో "జగనన్న పచ్చ తోరణం" కార్యక్రమంలో భాగంగా శంఖవరంలో ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ చేతులు మీదగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఎంపిడిఓ మరియు సచివాలయం ఈవో తదితరులు పాల్గొన్నారు.

జాతి మనుగడకు ఆధారం చెట్లు

రాజన్న వన వికాసం పుస్తకం ఆవిష్కరణ

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి: "పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు - పర్యావరణ పరిరక్షణకు పునాదిరాళ్ళు" అని ప్రభుత్వ సలహాదారులు, వైసీపీ ప్రధాన కార్యదర్శి శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. "నరజాతి మనుగడకు ఆధారం చెట్లు - కోట్లాదిగా నాటండీ మన నేల ఈనినట్లు" అని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం జరిగిన "జగనన్న పచ్చతోరణం" కార్యక్రమంలో భాగంగా... "రాజన్న వన వికాసం" అనే పుస్తకాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. పర్యావరణ ప్రగతి - మనందరి లక్ష్యం కావాలన్న సందేశంతో ప్రచురించబడిన ఈ పుస్తకంలో గ్రంథస్తమైన సమాచారాన్ని ఈదర రత్నారావు సేకరించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. దాన్ని నిర్లక్ష్యం వహిస్తే ప్రకృతిలో సమతుల్యత లోపించి యావత్ జగత్ ఉనికే ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మనవాళి ఎదుర్కొంటున్న ప్రకృతి వైపరీత్యాలన్నీ అందుకే జరుగుతున్నాయని ఆయన వివరించారు. అయితే అతివృష్టి-కాకుంటే అనావృష్టి, కరువు-కాటకాలకు ప్రధాన కారణం ప్రకృతిలో సమతుల్యత లోపించడమేనని వెల్లడించారు.

ఈ ప్రకృతి వైపరీత్యాలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని సజ్జల రామకృష్ణారెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పచ్చతోరణం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 20కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. అప్పుడే పర్యావరణం మెరుగై ప్రకృతి శాంతిస్తుందన్నారు. అందమైన, ఆరోగ్యకరమైన సమాజం ఆవిష్కృతమౌతుందని తెలిపారు. పుడమికి హరితహారం సమర్పించడమే జగన్న పచ్చ తోరణం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

ఈ సందర్భంగా ఒక్క మానవజాతి మనుగడకే కాక సమస్త జీవకోటికి ఆహారం, ప్రాణవాయువు సమకూర్చే మొక్కలను పెంచుతామంటూ ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు లేళ్ళ అప్పిరెడ్డి, వైసీపీ నేతలు దేవళ్ళ రేవతి, గులాం రసూల్, కొమ్మాలపాటి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

స్పందించేందుకు సిద్ధంగా ఉండండి..

ఐఏఎఫ్ కమాండర్లతో రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ: వెంటనే స్పందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని భారత వాయుసేన కమాండర్స్‌కు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ఢిల్లీలోని ఐఏఎఫ్ ప్రధాన కార్యాలయమైన వాయుభవన్‌లో ఎయిర్‌ఫోర్స్ కమాండర్స్ కాన్ఫరెన్స్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ కమాండర్స్‌తో పలు అంశాలపై మాట్లాడారు. లఢక్ సరిహద్దులో చైనాతో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఐఏఎఫ్ పోషించిన కీలక పాత్రను రాజ్‌నాథ్ అభినందించారు.

భారత్, చైనా మధ్య సరిహద్దులో ఘర్షణ వాతావరణం కొనసాగుతున్న నేపథ్యంలో చిన్న ఆదేశాలతోనైనా వేగంగా స్పందించేందుకు సిద్ధంగా ఉండాలని ఎయిర్‌ఫోర్స్ కమాండర్స్‌కు సూచించారు.

గత ఏడాది పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని బాలాకోట్‌లో ఉగ్రవాద స్థావరాలపై మెరుపుదాడులు చేసిన తీరును ప్రశంసించారు.

"తదుపరి దశాబ్దంలో భారత వైమానిక దళం" అనే థీమ్‌తో మూడు రోజులపాటు జరుగనున్న ఎయిర్‌ఫోర్స్ కమాండర్ల సదస్సుకు భారత వాయు సేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఆర్‌కేఎస్ భదౌరియా అధ్యక్షత వహించారు. తొలి రోజు సమావేశంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తోపాటు రక్షణ శాఖ, రక్షణ ఉత్పత్తి కార్యదర్శులు పాల్గొన్నారు.

అంబటి రాంబాబుకు కరోనా పాజిటివ్

గుంటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అంబటి రాంబాబుకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో ఆయన ప్రస్తుతం ఐసోలేషన్‌లో ఉన్నారు. తాజాగా తన ఆరోగ్యంపై స్పందించిన అంబటి రాంబాబు.. కరోనా పాజిటివ్‌గా వచ్చిందని చెప్పారు. తాను చాలా ధైర్యంగా ఉన్నానని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ మేరకు ఓ సెల్ఫీ వీడియో విడుదల చేశారు. 'నాకు కరోనా పాజిటివ్ వచ్చింది. ఈ విషయం తెలిసి చాలా మంది కాల్స్ చేస్తున్నారు. కానీ ఐసోలేషన్‌లో ఉండటం వల్ల వారికి సమాధానం ఇవ్వలేకపోతున్నాను. ఒక ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాను. చాలా ధైర్యంగా ఉన్నాను.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ రోజు ఉదయమే నాకు కరోనా సోకినట్టుగా నిర్ధారణ అయింది. త్వరలోనే కోలుకుని మీ ముందుకు వస్తాను' అని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

మైనర్ బాలిక కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం

తూర్పుగోదావరి: సీతానగరం ఘటన బాధితుడిని మంత్రి తానేటి వనిత పరామర్శించారు. రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భాదితుడిని బుధవారం రోజున పరామర్శించిన మంత్రి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం లేదంటూ దళిత సంఘాలు మంత్రి దృష్టికి తీసుకురావడంతో ఘటనకు సంబంధించిన బాధ్యులైన వారందరిపై చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు.

కాగా.. లైంగికదాడికి గురైన రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం, మధురపూడి గ్రామానికి చెందిన మైనర్ బాలికను కూడా మంత్రి తానేటి వనిత పరామర్శించారు. రాజమండ్రి ఆస్పత్రిలో చికిత్స

పొందుతున్న బాలికను పరామర్శించిన మంత్రి, ప్రభుత్వం తరపున సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాధితురాలికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేసినట్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో పాల్గొన్న కె.కె.రాజు

విశాఖ సిటీ : 71 వనమహోత్సవంను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన జగనన్న పచ్చతోరణంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజికవర్గంలో జీవీఎంసీ సమక్షంలో 55 వార్డు ధర్మానగర్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షిత ప్రతిఒక్కరు మొక్కలను నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అని మొక్కలను నాటడం వల్ల భవిష్యత్తులో ఆక్సిజన్ కి ఇబ్బంది పడవలసి అవసరం వుండదని చెప్పారు. వాతావరణం సమతుల్యత,పర్యావరణ పరిరక్షణ ద్యేయంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు "జగనన్న పచ్చతోరణం" పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 20 కోట్ల మొక్కలు నాటే బహుత్తరమైన కార్యక్రమంను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-4 కమిషనర్ సింహాచలం, 55వార్డు నాయకురాలు కె.వి.ఎన్ శశికళ,సేనపతి అప్పారావు, కటుమూరి సతీష్, యస్.ఎ.స్వామి, జె.గోవింద్,వై.శ్రీనివాస్,టి.వెంకటరావు,బద్రి, గంగమహేష్, మరియు జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవం కార్యక్రమంలో టెక్కలి లో మొక్కలు నాటిన మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి

టెక్కలి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న-పచ్చతోరణం, వన మహోత్సవం లో భాగంగా టెక్కలి లో మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర మాజీ మంత్రి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డా కిల్లి కృపారాణి , రెవెన్యూ అధికారులు, అటవీశాఖ అధికారులు, ఏ.పి.ఓ ,పలువురు నేతలు పాల్గొన్నారు.

జగనన్న పచ్చతోరణం

పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది

విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " జగనన్న పచ్చ తోరణం " కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న అన్ని హౌసింగ్ లేఔట్ లలో మొక్కలు నాటే కార్యక్రమం ఈనెల 30 వ తారీకు లోపల పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ డ్వామా సిబ్బంది కి ఆదేశాలు ఇచ్చారు. బుధవారం నాడు పెందుర్తి మండలం, గుర్రంపాలెం పంచాయతీ, అక్కిరెడ్డిపాలెం లో పేదల హౌసింగ్ లేఅవుట్ వద్ద 71వ వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన అటవీశాఖ మొక్కలు నాటిన తర్వాత వాటిని పెంచే బాధ్యత పంచాయతీ కార్యదర్శులు తీసుకోవాలని కోరారు. స్థానిక శాసన సభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి ని కాపాడవలసిన బాధ్యత అందరిది అన్నారు. ముఖ్యమంత్రి తలపెట్టిన "జగనన్న పచ్చతోరణం" పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు.

ఈ సందర్భంగా ఆహుతులు అందరిచే ప్రతి ఒక్కరం 10 మొక్కలు నాటుతామని, చెట్ల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుతామని, వనాలను నరకనివ్వమని, వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరిస్తామని, రాష్ట్రాన్ని పచ్చని తోరణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈరోజు 71 వ వనమహోత్సవం లో భాగంగా పెందుర్తి నియోజక వర్గం, గుర్రంపాలెం హౌసింగ్ లేఔట్ లో అధికారులు అందరూ మొక్కలు నాటారు.

జిల్లా వ్యాప్తంగా ఈరోజు మొత్తం 30000 మొక్కలు నాటడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అటవీశాఖ కన్జర్వేటర్ రామ్ మోహన్ రావు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ఆర్ డి ఓ పి. కిషోర్, డి ఎఫ్ ఓ లక్ష్మణ్, డి ఎఫ్ ఓ అనంతసాగర్, స్క్వాడ్ డి ఎఫ్ ఓ సూర్యనారాయణ , వుడా డి ఎఫ్ ఓ శాంతి స్వరూప్, డి పి ఓ కృష్ణ కుమారి, డ్వామా ఎ పి డి ఆంజనేయులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.50 లక్షల వజ్రం లభ్యం

పన్నా: మధ్యప్రదేశ్‌లోని ఓ గనిలో భారీ వజ్రం లభ్యమైంది. పన్నా జిల్లాలో 10.69 క్యారెట్ల వజ్రం బయటపడినట్లు అధికారులు వెల్లడించారు. రాణిపూర్ ప్రాంతంలోని గనిని లీజుకు తీసుకున్న ఆనందిలాల్ కుష్వాహా (35) 10.69 క్యారెట్ల వజ్రాన్ని స్థానిక వజ్రాల కార్యాలయంలో జమచేసినట్లు పన్నా వజ్రాల అధికారి ఆర్.కె.పాండే తెలిపారు. ఈ విలువైన రాయిని వేలం వేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వ రాయల్టీ, పన్నులను తగ్గించిన తరువాత ఆదాయాన్ని డిపాజిటర్‌కు ఇస్తామని స్పష్టం చేశారు. వజ్రం విలువను తేల్చాల్సి ఉంది. దాని నాణ్యత ఆధారంగా రూ.50 లక్షల విలువ చేస్తుందని స్థానిక నిపుణులు పేర్కొంటున్నారు.

ఆనందిలాల్ ఇటీవలే 70 సెంట్ల వజ్రాన్ని కూడా కార్యాలయంలో జమ చేశారు. కరోనా లాక్‌డౌన్ సడలింపుల అనంతరం ఇక్కడ లభ్యమైన మొదటి పెద్ద వజ్రం అని కుష్వాహా అన్నారు.

తనతోపాటు తన భాగస్వామి ఆరు నెలలుగా గనిలో చాలా కష్టపడుతున్నామని, ఈ వజ్రం లభించినప్పుడు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యా మని విలేకరులతో సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలోని పన్నా జిల్లా వజ్రాల నిల్వలకు ప్రసిద్ధి చెందింది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com